సాక్షి 24|7 Weekend

సిద్దిపేట

ఆదివారం 7-1-2018

ఊరు మురిసేలా

విదేశాల్లో స్థిరపడినా పుట్టిన ఊరును మరిచిపోలేదు. సంపాదించిన దాంట్లోంచి కొంత సేవకు కేటాయిస్తున్నారు. గ్రామాభివృద్ధి, బడి, గుడి, విద్య, వైద్యం తదితర రూపాల్లో సేవలందిస్తూ మమకారం చాటుకుంటున్నారు. జవనరి 9న ఎన్నారై దినోత్సవం సందర్భంగా ప్రవాస తెలంగాణ వాసుల సేవా కార్యక్రమాలపై వీకెండ్ ప్రత్యేకం..

-7,8-9 పేజీల్లో



జిల్లాలోని మొత్తం చెరువులు **1,855**

నాలుగో విడతలో ఎంపికైన చెరువులు **630**

తొలి దశలో ఎంపికైన చెరువులు **167**

మరమ్మతుకు కేటాయించిన నిధులు రూ. **35.60** కోట్లు

మిషన్ రెడీ

నాలుగో విడత మిషన్ కాకతీయ..

- మొదటి దశలో కొన్ని చెరువులకు నిధులు
- సత్వరమే మరమ్మతులకు ఆదేశాలు
- పనులు వేగవంతం చేయాలని సూచన

సాక్షి, సిద్దిపేట: జిల్లాలో నాలుగో విడత మిషన్ కాకతీయ కింద చెరువుల మరమ్మతు పనులకు నిధులు విడుదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 630 చెరువులకు నాలుగో విడత మిషన్ కాకతీయ కింద మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా, ప్రస్తుతం 167 చెరువుల పనులకు రూ.35.60 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

చెరువులకు పునరుజ్జీవం

జిల్లా వ్యాప్తంగా 1,855 గొలుసుకట్టు చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటి పరిధిలో 101976.83 ఎకరాల ఆయకట్టు ఉంది. వీటిని నీటితో నింపే లక్ష్యంతో మూడు

- మిగతా 6లో

ఉద్యమబాటలో..

సిద్దిపేటకమాన్/చిన్నకోడూరు(సిద్దిపేట): నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలంటూ జేఏసీ, వామపక్షాలు సిద్దిపేట నుంచి శనివారం నేరెళ్లకు పాదయాత్ర చేపట్టాయి. ఈ సందర్భంగా మార్గమధ్యంలోనే రామంచలో ప్రొఫెసర్ కోదండరాం, వామపక్షాల నేతలు తమ్మినేని వీరభద్రం, చాడ వెంకటరెడ్డి భోజనాలు చేశారు. టీఆర్ఎస్ సర్కారు, పోలీసులు ప్రజల హక్కులను కాలరాస్తున్నాయని కోదండరాం ధ్వజమెత్తారు.



11లో


991 మంది ఔట్

వివరాలు 6లో

సమస్యల సాధనకు పీఆర్‌టీయూ కృషి

సిద్దిపేట ఎడ్యుకేషన్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు పీఆర్‌టీయూ స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, కొత్త నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం డీఈఓ కార్యాలయ ఆవరణంలో పీఆర్‌టీయూ డైరీని పరీక్షల సహాయ సంచాలకులు శ్యాంప్రసాద్‌రెడ్డి చే తుల మీదుగా ఆవిష్కరించా రు. కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంఈఓ నర్సమ్మ, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులతో పా టు రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న శ్యాంప్రసాద్‌రెడ్డి, సంఘం నేతలు



ప్రకృతికి దిద్దిన పాపిటలా..

మిరుదొడ్డి(దుబ్బాక): దూరపు కొండలు నలుపు. అటు ఇటు నింగికి అద్దం పట్టినట్లు పచ్చని పంట పొలాలు. మధ్యలో పాపిట తీసిన వైనంలా చెరువు కట్ట సోయగం. చూసిన ప్రతి ఒక్కరికి ఈ దృశ్యం మహదానందం కలిగిస్తోంది. మిరుదొడ్డి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి గ్రామాల శివారులో సహజసిద్ధంగా వెలసిన మల్లన్న బండపై నుండి ఈ దృశ్యం కనిపించగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.

సమాచారం

మల్లన్న ఆలయంలో 11న బహిరంగ వేలం



కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈ నెల 11న 4 అంశాలకు సీల్డు కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రామకృష్ణారావు తెలిపారు. శనివారం దేవస్థాన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జనవరి 11 నుంచి డిసెంబర్ 31 వరకు ఏడాది కాల పరిమితితో లైసెన్సులు పొందడానికి వేలం పాటలు నిర్వహిస్తున్నామన్నారు. మల్లన్నకు భక్తులు సమర్పించిన తలనీలాలు పోగుచేసుకునే హక్కు లైసెన్స్‌కు రూ.20 లక్షల ధరావత్తు చెల్లించాలని, స్వామికి మొక్కుబడిగా వచ్చే ఒడిబియ్యం పోగుచేసుకునే హక్కు లైసెన్స్‌కు రూ.3 లక్షలు, స్వామి వెండి కోరమీసాలు అమ్ముకొనే హక్కు లైసెన్స్‌కు రూ.2 లక్షలు, మల్లన్న గుట్టపై రేణుక ఎల్లమ్మ వద్ద కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్మకానికి లైసెన్స్ హక్కుకు రూ.2 లక్షలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా షెడ్యూల్ కోరకు రూ.2 వేలు ఈ నెల 9, సాయంత్రం 5 గంటలలోపు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 10 నుంచి 11వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు షెడ్యూల్ తీసుకుని సీల్డు కమ్ బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది ఏఈ ప్రతాప్, వై.జగన్, నర్సింహులు, బి.అంజయ్య, బి.పోచయ్య, ఎం.పోచయ్య, కొండ శ్రీనివాస్, హైమత్ పాల్గొన్నారు.

10న హమాలీల బంద్


మాట్లాడుతున్న లక్ష్మణ్

సిద్దిపేటకమాన్: హమాలీ కార్మికుల కూలీ రేట్లను పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో ఆయన మాట్లాడారు. సిద్దిపేటలో 600 మంది హమాలీ కార్మికులు ఉన్నారన్నారు. రోజంతా పనిచేస్తున్నా సరిపడా కూలీ దొరకడం లేదన్నారు. కూలీ రేట్ల పెంపుపై యజమాన్యాలు స్పందించకపోవడంతో ఈ నెల 10న పని బంద్ చేసి భారీ ఊరేగింపుతో పాటు సభను నిర్వహించనున్నట్లు చెప్పా రు. పెద్దసంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిరాజుద్దీన్, నాయకులు రాజయ్య, దుర్గయ్య, యాదయ్య, మల్లేశం, చంద్రం పాల్గొన్నారు.

11 నుంచి పోతారంలో కబడ్డీ పోటీలు

బెజ్జంకి(సిద్దిపేట): పోతారంలో గల నేషనల్ ఆర్మీ యూత్ ఆధ్వర్యంలో బెజ్జంకి ఎస్ఐ అభిలాష్ సహకారంతో ఈ నెల 11 నుంచి 3 రోజుల పాటు కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు యూత్ అధ్యక్షుడు ఎలిమెటి సతీష్ తెలిపారు. ఈ పోటీలలో బెజ్జంకితో పాటు చిన్నకోడూరు, కోహెడ, హుస్నాబాద్ మండలాలకు చెందిన క్రీడా జట్లు పాల్గొనవచ్చని సూచించారు. ఆసక్తి గల క్రీడాకారులు పూర్తి వివరాలకు 9494729719, 8185812506 నంబర్లలో సంప్రదించాలన్నారు.

16న అక్రమ రవాణా బియ్యం వేలం

సిద్దిపేటటౌన్: దాడుల్లో పట్టుబడిన రేషన్ బియ్యాన్ని ఈ నెల 16న వేలం వేయనున్నట్లు జిల్లా పౌర సరఫరా ల శాఖ అధికారి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బియ్యాన్ని గజ్వేల్‌లోని మండల స్థాయి గిడ్డంగిలో నిల్వ ఉంచాఛట, ఈ బియ్యం కావాల్సిన వ్యాపారులు 16న మధ్యాహ్నం 3 గంటలకు తహసీల్దార్‌ను సంప్రదించి టెండర్లు దాఖలు చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

ఎన్‌సీసీ కేడెట్లకు ఆయుధ శిక్షణ


ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సిద్దిపేట ఎడ్యుకేషన్: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం ఎన్‌సీసీ కేడెట్లకు ఆర్మీ సిబ్బంది ఆయుధ శిక్షణను అందించారు. సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, లైట్ మిషన్‌గన్, 0.22 రైఫిల్స్‌తో పాటు ఫైరింగ్‌పై కేడెట్లకు వివరించారు. ఆయుధాన్ని విడి భాగాలుగా విభజించి ఎలా జతచేయాలో చూపించారు. ఆయుధాల క్లీనింగ్, నిర్వహణను వివరించారు. నాయిబ్ సుబేదార్ సురేష్‌కుమార్, బెటాలియన్ మేజర్ ఖ్యాలీరాయ్, హవల్దార్ విజయమానే, ధనశేఖర్, కళాశాల ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ శ్రీనివాస్, భవాని, 300 మంది ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

సైన్స్ వ్యాప్తికి సరికొత్త పథకం

- విద్యార్థులను భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- కేంద్రం ఆధ్వర్యంలో 'అటల్ టింకరింగ్ ల్యాబ్'లు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో నాలుగు పాఠశాలలు ఎంపిక


సెయింట్ మేరీస్ విద్యానికేతన్

గజ్వేల్: గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో నానాటికీ సైన్స్ పరిజ్ఞానం తగ్గిపోతున్న తరుణంలో కేంద్రం 'అటల్ ఇన్నోవేషన్ మిషన్' పేరిట సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యార్థులను భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి హైస్కూల్ స్థాయి నుంచే పునాది వేయడానికి ఈ పథకం ద్వారా 'అటల్ టింకరింగ్ ల్యాబ్'లను ఏర్పాటు చేయబోతోంది. ఈ పథకానికి ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి నాలుగు పాఠశాలలు ఎంపికయ్యాయి.

సిద్దిపేటలో మూడు..

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ జన్మదినం సందర్భంగా 'అటల్ ఇన్నోవేషన్ మిషన్' పేరుతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో 'అటల్ టింకరింగ్ ల్యాబ్'లను ఏర్పాటు చేయబోతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నగర పంచాయతీ పరిధిలోగల ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్, సిద్దిపేటలోని ఇందిరానగర్ ఉన్నత పాఠశాల, సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడులోని తెలంగాణ మోడల్ స్కూల్, పటాన్‌చెరులోని నారాయణ హైస్కూల్ పథకంలో చోటు దక్కించుకున్న జాబితాలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా పది లక్షల మంది విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలనే కార్యాచరణతో ముందుకు సాగుతుండగా, ఇందుకోసం దేశవ్యాప్తంగా 1500 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందులో తెలంగాణకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 29 పాఠశాలలు ఉన్నాయి. 500 మంది విద్యార్థుల సంఖ్యను కలిగి ప్రయోగశాలల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న పాఠశాలలను ఈ పథకం కోసం ఎంపిక చేశారు. విద్యార్థుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తిని పెంపొందించి వారిలో సృజనాత్మకతను వెలికితీయడం, వారి సొంత ఆలోచనలతో వివిధ ప్రాజెక్టులను తయారు చేసి 'అటల్ టింకరింగ్ ల్యాబ్'ల ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు.

పాఠశాలకు రూ.20 లక్షలు..

ఇందుకోసం కేంద్రం ఎంపికైన పాఠశాలలకు రూ. 20లక్షలు కేటాయిస్తారు. మొదటి ఏడాదిలో రూ. 10లక్షలు మంజూరు చేశారు. ల్యాబ్‌లలో త్రీడి ప్రింటర్లు, కంప్యూటర్లు, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్ వివిధ పరికరాలను ఈ నిధులతో సమకూర్చుకోనున్నారు. ఐదేళ్లపాటు ల్యాబ్ నిర్వహణకు మిగతా రూ. 10లక్షలు విడుదల చేయనున్నారు. ఉన్నత పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో కొత్త ఆవిష్కరణలకు ఈ ల్యాబ్‌లు బాటలు వేయనున్నాయి. సైన్స్ పరిజ్ఞానం నానాటికీ తగ్గిపోతున్న తరుణంలో కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకం విద్యార్థులకు ఆశాదీపంలా మారనుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. 'అటల్ టింకరింగ్ ల్యాబ్' కోసం తమ పాఠశాల ఎంపిక కావడం పట్ల ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తామని ఆయన వివరించారు.

తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందనరావు


దుబ్బాకటౌన్: వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాధవనేని రఘునందనరావు అన్నారు. శనివారం దుబ్బాకలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో విసుగు వచ్చిందన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో అన్ని వర్గాలు సంతోషంతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో పూర్తిగా కేసీఆర్ కుటుంబపాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట కమలాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి బాలేష్‌గౌడ్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎంగారి రాజిరెడ్డి, అనీల్‌రెడ్డి, సుంకోజి ప్రవీణ్, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, దుబ్బాక నియోజకవర్గ బీజేపీ కన్వీనర్‌గా దుబ్బాక పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు పల్లె వంశీకృష్ణగౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఇచ్చిన ఉత్తర్వు పత్రాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావ్ శనివారం వంశీకృష్ణగౌడ్‌కు అందజేశారు.


వంశీకృష్ణగౌడ్‌కు ఉత్తర్వులు అందిస్తున్న రఘునందనరావు

పెళ్లి చేసుకోవాలని యువతికి బెదిరింపులు

ముగ్గురిపై కేసు నమోదు

కల్హేర్(నారాయణఖేడ్): పెళ్లి చేసుకోవాలని ఓ యువతిని బెదిరింపులకు గురిచేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సిర్గాపూర్ ఎస్‌ఐ మహేష్ శనివారం తెలిపారు. సిర్గాపూర్ మండలం వంగ్దాల్ రూప్లానాయక్ తండా యువతి రాథోడ్ ఆమని అదే తండాకు చెందిన మారుతి కొంత కాలం ప్రేమించుకున్నారు. ఇటీవలే ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. పెళ్లి చేసుకునేందుకు యువతి నిరాకరించింది. దీంతో పెళ్లి చేసుకోవాలని మారుతి వెంటపడడం ప్రారంభించాడు. ఆమె అంగీకరించకపోవడంతో మారుతి అన్న కొడుకులు మానిక్, భక్షిరాం, భీంరావు కలిసి ఆ యువతిని, ఆమె తండ్రి వసంత్‌ను చంపేస్తామని బెదిరింపులకు గురిచేశారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితులు ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ మహేష్ చెప్పారు.



ఉదయభానుడి కోసం..

మిరుదొడ్డి(దుబ్బాక): ఉదయం పొగ మంచు కురిసే వేళ... వెన్నులో చలి పుడుతుంటే జనాలు రగ్గులు, చలి మంటలు వేసుకొని ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుంటారు. మరి చిరు ప్రాణులు, పక్షుల సంగతేమిటి? గజగజ వణికించే చలిలో ఉదయ భానుడి వెచ్చని కిరణాల కోసం చిరు పక్షులు గుంపుగా కరెంటు తీగపై వాలిపోయాయి. వెచ్చదనం కోసం చిరుప్రాణుల నిరీక్షణ ప్రకృతికే వన్నె తెచ్చింది. ఈ దృశ్యం మండల కేంద్రమైన మిరుదొడ్డిలో శనివారం కనిపించగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.

యువకుడి ఆత్మహత్యాయత్నం

జెడ్పీటీసీ భర్త మోసం చేశాడని ఆరోపణ

సిద్దిపేటరూరల్: సిద్దిపేట జెడ్పీటీసీ భర్త తనను మోసం చేశాడని ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని పుల్లూరు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధితుడు, కుటుంబీకుల కథనం మేరకు మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన కర్రె కనకరాజు (45) వద్ద నుంచి రాఘవాపూర్ గ్రామానికి చెందిన జెడ్పీటీసీ గ్యార వజ్రవ్వ భర్త యాదగిరి రెండు సంవత్సరాల క్రితం కారును అద్దెకు తీసుకున్నాడు. అందుకు సంబంధించి ఓ అంగీకార పత్రాన్ని రాసుకున్నారు. దీంతో కొంత కాలానికి జెడ్పీటీసీ భర్త చేతిలో ఆ కారు ప్రమాదానికి గురైంది. అప్పట్లో కుకునూరుపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి యాదగిరి పట్టించుకోవడం లేదు. రెండేళ్లు గడుస్తున్నా కారుకు సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ రాలేదు. దీంతో బ్యాంకు చెల్లించాల్సిన బకాయిలు, ఫైనాన్స్ వారు బాధితుడి ఇంటికి తాళం వేశారు. యాదగిరి కారు ప్రమాదం చేయడంతోపాటు తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇంటి చుట్టూ తిప్పించుకుంటున్నాడు. దీంతో కనకరాజు దిక్కుతోచక పురుగుల మందు తాగి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబీకులు వెంటనే కనకరాజును సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కనకరాజు పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.



ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కనకరాజు

కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి



కుక్కల దాడిలో మృతిచెందిన గొర్రెలు

ములుగు(గజ్వేల్): గొర్రెల మందపై ఊరకుక్కలు దాడి చేసిన సంఘటనలో 30 గొర్రెలు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన పూడూరి మల్లేష్ తనకున్న గొర్రెలను శుక్రవారం రాత్రి కొట్టంలో తోలాడు. తెల్లవారు జామున వెళ్లి చూసే సరికి కుక్కల దాడిలో 30 గొర్రెలు మతి చెంది కనిపించాయి. గొర్రెల మృతితో సుమారు రూ.1.5లక్షల నష్టం వాటిల్లిందని, ఉపాధిని కూడా కోల్పోయానని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు

కొండాపూర్(సంగారెడ్డి): ట్రాక్టర్‌ను వెనుక నుంచి కారు ఢీ కొని డ్రైవర్‌కు స్వల్ప గాయాలైన సంఘటన శనివారం మండలంలోని మల్కాపూర్ 65వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం రాయికోడ్ మంలం పిప్పట్‌పల్లి గ్రామానికి చెందిన సంగమేశ్వర్ శనివారం ఉదయం కారులో సదాశివపేటకు వెళ్తున్న క్రమంలో మల్కాపూర్ 65వ జాతీయ రహదారి గోకుల్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఆగి వున్న ఇటుక ట్రాక్టర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. దీంతో డ్రైవర్ సంగమేశ్వర్‌కు నోరు కింది భాగంలో స్వల్పంగా గాయాలైనట్లు 108 సిబ్బంది ప్రశాంత్, పైలట్ రమేష్ తెలిపారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో గాయపడిన సంగమేశ్వర్ వద్ద రూ. 74,470 లు వుండగా ప్రభుత్వాస్పత్రిలోని వైద్యులకు అందించినట్లు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగమేశ్వర్

కంది పంట దగ్ధం

మద్దూరు(హుస్నాబాద్): ప్రమాదవశాత్తు రెండెకరాల కంది పంట దగ్ధమైన సంఘటన మండలంలోని గాగిళ్లాపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం మండలంలోని గాగిళ్లాపూర్‌కు చెందిన బండి బాలయ్య గత ఖరీఫ్‌లో రెండు ఎకరాల కంది పంటను వేశాడు. ఉన్నట్టుండి శుక్రవారం మధ్యాహ్నం వ్యవసాయ బావివద్ద చేతికొచ్చిన కందిచేనుకు నిప్పంటుకొని మంటలు లేచాయి. ఇది గమనించిన బాలయ్య మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. గుర్తు తెలియని వ్యక్తులే కంది పంటకు నిప్పంటించారని బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. పంట దగ్ధంతో తనకు 70వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.



దగ్ధమైన కందిచేనులో బాధిత రైతు బాలయ్య

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణ సమీపంలోని అల్లీపూర్ పారిశ్రామికవాడ దాల్‌మిల్‌లో పనిచేస్తున్న కార్మికుడు కరెంట్ షాక్ తగిలి శనివారం మృతి చెందినట్లు జహీరాబాద్ ఎస్‌ఐ. ప్రభాకర్ రావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు రాష్ట్రం తిర్చి జిల్లా ఈశ్వరపట్టి తాలుకా సేర్వారంపట్టి గ్రామానికి చెందిన అల్లగర్‌స్వామి(40) పది సంవత్సరాల క్రితం ఉపాధి కోసం జహీరాబాద్‌కు వచ్చాడు. అల్లీపూర్ పారిశ్రామికవాడలో గల ఓ దాల్‌మిల్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. తమిళనాడుకు చెందిన మరో కార్మికుడు పలానివెల్‌తో కలిసి వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. సేఫ్టీపరికరాలు వాడకుండా వెల్డింగ్ చేస్తున్న సమయంలో షాక్ తగిలి పడిపోయాడు. అక్కడ పనిచేస్తున్న వారు వెంటనే స్థానిక ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కార్మికుడు పలానివెల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.



అల్లగర్ స్వామి మృతదేహం

వృద్ధుడి అదృశ్యం..

మనోహరాబాద్(తూప్రాన్): ఫాం హౌస్‌లో పని చేస్తున్న వ్యక్తి అదృశ్యమైన ఘటన గత ఏడాది డిసెంబర్ 25న చోటు చేసుకుంది...ఎస్‌ఐ వరప్రసాద్ కథనం మేరకు రాజస్థాన్‌కు చెందిన విద్యాధర్‌సింగ్(55) మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామ శివారులో తారాచంద్ ఫాం హౌస్‌లో కొన్నేళ్లుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 25న ఫాంహౌస్ నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో అతని అల్లుడు పవన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



విద్యాధర్‌సింగ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మరొకరికి గాయాలు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని బండపల్లి సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బండి రాములు (40) అనే వ్యక్తి పుట్ట రమేష్‌తో కలిసి బైక్‌పై చేర్యాల వైపునకు వస్తుండగా చుంచనకోట నుంచి పునాదిరాళ్ల లోడుతో వస్తున్న ట్రాక్టర్ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో రాములు అక్కడికక్కడే మృతి చెందగా రమేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన రమేష్‌ను చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాస్తారోకో..

చేర్యాల–చుంచనకోట రహదారి విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలంటూ చుంచనకోట, లింగంపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జనగామ–సిద్దిపేట ప్రధాన రహదారిపై స్థానిక చుంచనకోట క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఈ రోడ్డులో ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.



రాములు (ఫైల్)



ప్రమాద సంఘటన

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
22.0°/13.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

W


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి మేలుకొలుపు (ఒగ్గ ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గ ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో ఆదివారం గదుల సమాచారం:
రూ.300 గదులు 27 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 24 ఖాళీగా ఉన్నాయి.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి ఎం.పోచయ్య ఫోన్: 9553783488.





Padi-Panta

చలికాలం.. జీవాలు పదిలం

హుస్నాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్రంలో గొల్లకుర్మలతో పాటు ఇతర కుటుంబాల వారు కూడా గొర్రెల పెంపకం చేపట్టి ఉపాధి పొందుతున్నారు. తక్కువ పెట్టుబడితో లాభాలను పొందగలగడంతో గొర్రెల పెంపకం ఇప్పుడు లాభదాయకంగా ఉంది. పెంపకందారులకు తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను అందించి ప్రోత్సహించడం వల్ల అనుభవం లేని గొల్లకుర్మలకు కూడా జీవాల పెంపకం చేపట్టాల్సి వస్తోంది. గొర్రెల పెంపకంలో అనుభవ లేమి, జీవాలకు వచ్చే వ్యాధుల గురించి తెలియకపోవడం, సరైన సమయంలో నివారణ చర్యలు చేపట్టకపోవడం వల్ల జీవాలు వ్యాధుల బారినపడి మరణిస్తుడంతో గొర్రెల పెంపకందారులకు ఆర్థికంగా నష్టపోతున్నారు. గొర్రెల పెంపకంలో, వాటికి వచ్చే వ్యాధుల నివారణలో జాగ్రత్తలు తీసుకొంటే గొర్రె పిల్లలు ఎదిగి మంచి లాభాలను ఆర్జించి పెడతాయి. చలికాలంలో వచ్చే వ్యాధులపై తగిన జాగ్రత్తలు తీసుకుంటే సంక్రాంతి తర్వాత గొర్రెలకు తగ్గి మందలు హెచ్చే అవకాశం ఉంటుందని హుస్నాబాద్ మండల పశువైద్యాధికారి విజయభాస్కర్ చెబుతున్నారు. ఆయన సూచనలు..

- నోటిపుండ్లు, అమ్మతల్లి రోగాలు
- గొర్రెల పెంపకందారులు ముందే జాగ్రత్తలు తీసుకోవాలి
- పశువైద్యాధికారి సలహా సూచనలు



డాక్టర్ విజయభాస్కర్,

నోటి పుండ్లు: సూక్ష్మజీవుల వలన గొర్రెల్లో అన్ని కాలాల్లో ముఖ్యంగా చలికాలంలో సంక్రమించే అంటువ్యాధి ఇది. ప్రస్తుతం మన దేశంలో అన్ని రాష్ట్రాల గొర్రెలలో ఈ వ్యాధి ఉన్నట్లు పశు వైద్యులు చెబుతున్నారు.

లక్షణాలు: ముక్కుపై, పెదవులపై, కంటిచుట్టూ పొక్కులు, బొబ్బలు వస్తాయి. పుండ్ల వలన గొర్రె నోరు తెరవలేకపోతుంది. గాయాల నుంచి చీము, నెత్తురు కారుతుంది. కన్ను, ముక్కు నుంచి చిక్కటి ద్రవం కారుతుంది. నోటి నుంచి ఎక్కువ లాలాజలం కారుతుంది. గొర్రె పిల్లలలో వ్యాధి ప్రభావం ఎక్కువ ఉండటం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తాయి. పాలు తాగేటప్పుడు తల్లి గొర్రెకు సంక్రమించి పొదుగుకు గజ్జి వస్తుంది.

చికిత్స: పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో గాయాలను శుభ్రం చేయాలి. పొక్కులపైన 5 శాతం సల్ఫేట్‌ను పూయాలి. గొర్రెలకు గంజిని ఆహారంగా అందించాలి.

నివారణ: వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరు చేసి చికిత్స చేయాలి. పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలి.



మేతకు వెళ్తున్న గొర్రెల మంద



చనిపోయిన గొర్రె పిల్ల

అమ్మతల్లి(బొబ్బరోగం): సూక్ష్మజీవుల వలన గొర్రెల్లో చలికాలంలో సంక్రమించే అంటువ్యాధి. దీని వలన శరీరంపై పొక్కులు వస్తాయి. ఈ వ్యాధి సోకిన పెద్ద జీవాల్లో 50 శాతం, పిల్లల్లో 90 శాతం వరకు మరణాలు సంభవిస్తాయి. వ్యాధి ఉన్న గొర్రెలతో కలిసి ఉన్నప్పుడు ఇతర వాటికి నేరుగా స్పర్శ ద్వారా ఈగల, దోమలు, ఇతర కీటకాల ద్వారా కూడా వ్యాపిస్తుంది.

లక్షణాలు: వ్యాధిసోకిన గొర్రెల్లో అధిక జ్వరం, చర్మంపై వెంట్రుకలు తక్కువగా వున్న ప్రదేశాలలో, ముఖం, చెవులు, తొడలు, పొదుగుపై బొబ్బలు వచ్చి శరీరమంతా వ్యాపిస్తుంది. నోటిలోని చిగుళ్లపై పూత వచ్చి పుండ్లు పడతాయి. ముక్కు రంధ్రాలు, పెదవులపై పుండ్లు వచ్చి నిమోనియా కలిగి చిన్న పిల్లలు అతిగా పారుతూ మరణిస్తాయి. చూడు గొర్రెలలో గర్భస్రావం జరుగుతుంది.

చికిత్స: వ్యాధి సోకిన గొర్రెలకు సౌకర్యంగా ఉండేటట్లు చూసి గంజి వంటి ఆహారాన్ని ఇవ్వాలి. పుండ్లకు వేప నూనె లేదా హిమాక్స్ వంటి పూత మందులు పూయాలి.


నివారణ: వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరుచేసి చికిత్స చేయాలి. అమ్మతల్లి టీకా 1 మి.లీ చొప్పున మందలో మిగిలిన గొర్రెలకు చర్మం కింద ఇవ్వాలి.

గుండె నిమ్ము (నిమోనియా): గొర్రెల్లో గుండె నిమ్ము లేదా నిమోనియా వ్యాధి తరచూ వస్తుంది. చలికాలంలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ ఉంటుంది. వైరస్ లేదా ఇతర సూక్ష్మ క్రిములు ద్వారా వ్యాపిస్తుంది.

వ్యాధి లక్షణాలు: జ్వరం, దగ్గు, ముక్కు నుంచి చీమిడి (నీరు కారడం) ఎగ శ్వాస, రాత్రులందు మంద దగ్గరకు వచ్చి ఎక్కువ సంఖ్యలో జీవాలు కంగున దగ్గుతుంటాయి. **రోగ నిర్ధారణ:** చనిపోయిన గొర్రెలను కోసి చూస్తే దొబ్బ గట్టిబడి ఉంటుంది. ఊపిరితిత్తులు కోసి నీటిలో వేస్తే మునుగుతుంది.

చికిత్స: స్ట్రెప్టోపెన్సిలిన్ 4–5 మి.గ్రా లేదా జంటామైసిన్ 2–4 మి.గ్రా కిలో బరువు చొప్పున అందించాలి.

నివారణ: జీవాలుండే పాకను పొడిగా, గాలి వెలుతురు సమృద్ధిగా సోకేటట్టు నిర్మించాలి. దగ్గుతున్న జీవాలను గుర్తించి వీలైనంత త్వరగా చికిత్స చేయించాలి.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

సిద్దిపేట జోన్:	98665 53321
సిద్దిపేటటౌన్:	95424 25767
సిద్దిపేట అర్బన్/ క్రైం:	90109 09073
సిద్దిపేట ఎడ్యుకేషన్:	99859 16666
సిద్దిపేట రూరల్:	99899 92996
చిన్నకోడూరు:	97054 44264
నంగునూరు:	97053 47326
ప్రశాంత్‌నగర్:	86869 60064
సిద్దిపేటకమాన్:	98669 84788
బెజ్జంకి:	94405 01027
చేర్యాల:	80961 45250
కొమురవెల్లి:	95055 07605

public voice

సిద్దిపేటరూరల్: తమ సమస్యలను తీర్చాలని ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా అధికారుల మనసు కరగకా, తమ సమస్య తీరక సతమతమవుతున్నారు పట్టణ ప్రజలు. వారి యొక్క సమస్యలను తీర్చాలని సాక్షి ద్వారా డిమాండ్ చేస్తున్నారు.

ప్రజాధనం దుర్వినియోగం చేయొద్దు..



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా వేసిన సీసీ రోడ్లను ధ్వంసం చేసి పైపులైన్లను వేస్తున్నారు. దీనివల్ల ప్రజాధనం పెద్దమొత్తంలో వృథా అవుతుంది. ధ్వంసం అయిన ప్రదేశాల్లో తిరిగి సీసీ రోడ్లు నిర్మించకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు.

– చేర్యాల రామకృష్ణ, రాఘవాపూర్

'డబుల్' నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి



ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తుంది. నాసిరకం ఇసుకతో నిర్మిస్తుండడంతో ప్రభుత్వం కన్న కలలు నీరుగారి పోయేలా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే డబుల్‌బెడ్రూం ఇళ్లను నాణ్యతతో నిర్మించేలా చూడాలి..

–దండు ప్రభాకర్, లక్ష్మిదేవిపల్లి

ఆరోగ్యం పై అవగాహన పెంచాలి..



శీతాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని జనాలు ఎక్కువగా సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. గ్రామంలో ఉన్న అంగణ్‌వాడీ కేంద్రాల టీచర్ల ద్వారా గాని, లేక ఏఎన్ఎమ్‌ల ద్వారాగాని ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన, పరిశుభ్రం తదితర అంశాలపై అవగాహన కల్పించాలి..

– పడిగే నాగరాజు, పెద్దలింగారెడ్డిపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

చలో సెల్ఫీ లేలో..

- కొత్త పుంతలతో పట్టణం
- చిహ్నాలుగా కళాత్మక నిర్మాణాలు
- సెల్ఫీ మోజులో అన్ని వర్గాల ప్రజలు
- కట్టడాల వద్ద సందడి



బతుకమ్మ ప్రతిమ వద్ద సెల్ఫీదిగుతున్న మహిళలు(ఫైల్)

సిద్దిపేటజోన్:

సిద్దిపేట పట్టణం క్రమేపీ సెల్ఫీ స్పాట్‌గా మారుతోంది. గతంలో సెల్ఫీలు కేవలం ఇతర ప్రాంతాల్లో దిగడానికి ఇష్టపడే పట్టణ జనం ఇటీవల నిర్మించిన కళాత్మక కట్టడాల వద్ద సెల్ఫీలకోసం ఎగబడుతున్నారు.

రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ముందుచూపుతో పలు చోట్ల నిర్మించిన కళాత్మక నిర్మాణాలు సిద్దిపేటను సెల్ఫీ కేంద్రంగా మార్చేందుకు దోహదపడుతున్నాయి. లక్షలు వెచ్చించి నిర్మించిన కట్టడాలన్నీ పట్టణానికి నేడు రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయి. ప్రతి వీకెండ్ రోజుల్లో, సెలవు దినాల్లో, పండుగ రోజుల్లో జనం వాటి వద్ద సెల్ఫీలు దిగుతున్నారు. మొదటగా మార్కెట్‌యార్డు వద్ద రైతు కుటుంబంను ఎంతో కళాత్మకంగా నిర్మించారు. రైతు, అతని భార్య, కూతురు, ఎండ్ల బండి, రెండు ఆవుల సమూహం వ్యవసాయ రైతు కుటుంబాన్ని గుర్తుకు తెచ్చేలా అందంగా నిర్మించారు. దీంతో ప్రజలు పెద్దఎత్తున వాటి వద్ద సెల్ఫీలు దిగారు. ఇదే సమయంలో కొమటిచెరువు పైన బతుకమ్మతో తల్లీబిడ్డల నిర్మాణం, లవ్‌సిద్దిపేట లాంటి అపురుపమైనా నిర్మాణాలు సందర్శకులకు సెల్ఫీ కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో వాటి వద్ద సెల్ఫీలు దిగుతున్నారు. ఇదే సమయంలో కోర్టు వద్ద ఏర్పాటు చేసిన క్లాక్‌టవర్‌కు సెల్ఫీల తాకిడి పెరిగింది. ఏది ఏమైనా సిద్దిపేటలో నిర్మించిన కట్టడాలన్ని సెల్ఫీ స్పాట్‌గా మారుతున్నాయి.



క్లాక్‌టవర్ వద్ద సెల్ఫీ



లవ్ సిద్దిపేట వద్ద ..



జింక ప్రతిమ వద్ద ...

దళితులను మోసం చేస్తున్న కేసీఆర్

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ



సాయికి నియామకపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేటటౌన్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకొని టీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెస్తే మొట్టమొదటి ముఖ్యమంత్రిగా దళిత వ్యక్తినే నియమిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటగా మోసం చేసింది దళితులనేనని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్‌వర్మ అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో డీసీసీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా పంగ సాయిని నియమించి నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌వర్మ మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో ఇసుక మాఫియాలో దళితులను బలిపశువులను చేసి వారిని పోలీసుల చేత లాఠీఛార్జీ చేయించిన ఘనత టీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పదవులు పొందడం ముఖ్యం కాదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో తెలియజెప్పాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంప మహేందర్‌రావు, పీసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు వహీద్‌ఖాన్, డీసీసీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కలీమోద్దీన్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సిద్దిపేటకమాన్: సిద్దిపేట ఇందిరానగర్ జెడ్పీహెచ్‌లో విద్యార్థులకు శనివారం రాష్ట్రీయ బాలస్వాస్తిక్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 18 సంవత్సరాలోపు వయస్సు ఉన్న విద్యార్థులకు పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి, ఇతర వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే ఇంచార్జి ఎం పాండురంగాచారి, డాక్టర్ ఎస్‌కే నీలోఫర్, ఫార్మాసిస్ట్ సందీప్, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల ఆకస్మిక తనిఖీ

సిద్దిపేటటౌన్: సిద్దిపేట పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్‌వో మాట్లాడుతూ సంక్రాంతి పండగ నేపథ్యంలో ఈ నెల 13 వరకే సైట్ ఆన్‌లో ఉంటుంది కావున సరుకులన్ని ఆదివారంనుంచే వినియోగదారులకుసరఫరాచేయాలని సూచించారు.

నూతన నియామకం

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎస్టీయూ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు జైన సత్యం ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా భూమయ్య, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రవీందర్‌రెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనాన్ని మరో చోట నిర్మించాలి

నంగునూరు(సిద్దిపేట): గతంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని కూల్చివేయకుండా కొత్త భవనాన్ని మరోచోట నిర్మించాలని అంక్షాపూర్ గ్రామస్తులు కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ నీటిపారుదల శాఖమంత్రి హరీశ్‌రావు గ్రామానికి నూతన పంచాయతీ భవనం మంజూరు చేశాడన్నారు. కొత్త భవనంకోసం పటిష్టంగా ఉన్న పాత భవనాన్ని కూల్చివేయడాన్ని తాము అడ్డుకున్నామన్నారు. పాక్షికంగా కూల్చివేసిన పంచాయతీ భవనానికి మరమ్మతులు చేసి మరో చోట నూతన భవనం నిర్మించాలని గ్రామస్తులు ఎల్లయ్య, రాజయ్య, రాంరెడ్డి, కిష్టయ్య, తదితరులు కోరారు.

రాష్ట్రంలో అవినీతి పాలన

నంగునూరు(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం అధికారుల సహకారంతో అవినీతి పాలన సాగిస్తోందని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. శనివారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ కొందరు అధికారులు టీఆర్ఎస్ నాయకుల చెప్పుచేతల్లో పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు టీఆర్ఎస్ కార్యకర్తలకే ఇప్పిస్తూ ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి శ్రీనివాస్, మద్దెబోయిన నరేందర్, చెలికాని యాదగిరి, గౌరబోయిన సంపత్, కుమార్, కిషన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

‘స్వర్ణభారతి’ ట్రస్ట్ ఉపాధి శిక్షణ



10లోగా దరఖాస్తు చేసుకోవాలి: మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు శుభవార్త. స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నిరుద్యోగులకు వివిధ స్వయం ఉపాధి పథకాల్లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శనివారం ఆయన ‘సాక్షి’తో మాట్లాడుతూ, ట్రస్ట్ కింద ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణనిస్తారన్నారు. శిక్షణ సమయంలో భోజన వసతి కల్పిస్తారని, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 10లోగా సిద్దిపేటలోని మంత్రి నివాసంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 19 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్కులు అర్హులన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో 11న ముగ్గుల పోటీలు

సిద్దిపేటటౌన్: సంక్రాంతి పండగ నేపథ్యంలో సిద్దిపేట పట్టణంలో ఈనెల 11న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్‌గుప్తా తెలిపారు. శనివారం సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడుతూ వైశ్య భవన్‌లో జరిగే ఈ పోటీల్లో పాల్గొనదలిచిన వారు వాసవి ప్రింటర్స్ (9848192125), వైశ్య భవన్ (8985892920), శివసాయి ఇంటర్‌నెట్ (9030784390) నంబర్లలో సంప్రదించి, ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటలలోపు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మొదటి బహుమతిగా రూ.5 వేలు లేదా బీరువా, రెండో బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్, మూడో బహుమతిగా పీజన్ డిన్నర్‌సెట్, కన్సొలేషన్ బహుమతులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు తిరుపతిరెడ్డి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జగదీశ్వర్‌గుప్తా



మీరు చూస్తున్నది..

మిరుదొడ్డి(దుబ్బాక): రేడియో.. ఇది ఒకప్పుడు జనానికి వినోదం కలిగించిన సాధనం. నాడు ఒకరి ఇంట్లో రేడియో ఉందంటే చాలు, చుట్టూ జనాలు చేరేవారు. రేడియోలో వచ్చే పలు కార్యక్రమాల వివరాలను శ్రద్ధగా వింటూ కాలక్షేపం చేసేవారు. ఇక బీడీలు చుట్టే వారైతే రేడియోను మధ్యలో పెట్టుకుని చుట్టూరా చేరి పాటలు, నాటికలు, వివిధ ప్రసారాలను శ్రద్ధగా వింటూ కష్టాన్ని మర్చిపోయేవారు. కాలక్రమంలో ఇంటింటా కలర్ టీవీలు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్ల వినియోగం పెరిగిపోయే సరికి రేడియో అవసరం లేకుండా పోయింది. ఈ కాలం పిల్లలకు రేడియో అంటేనే తెలియని పరిస్థితి.. మిరుదొడ్డిలోని డాకోళ్ళ ఐలయ్య హోటల్‌లో ఇప్పటికీ పాత తరం రేడియో పని చేస్తోంది. అంతా దీన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు.

లెక్క చూపని వారు పక్కకే..

సాక్షి ముందే చెప్పింది..

- లెక్కలు చూపని వారిపై కొరడా
- జిల్లాలో 991 మంది సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు నోటీసులు
- 982 మంది ఎన్నికలకు అనర్హులుగా ప్రకటన
- వీరిలో 179 మంది గెలుపొందిన వారే



సిద్దిపేటజోన్: సాక్షి చెప్పిందే.. అక్షర సత్యం అయ్యింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చుల వివరాలు తెలియజేయని అభ్యర్థులను భవిష్యత్తు ఎన్నికలకు అనర్హులుగా ప్రకటిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లాలో గత ఎన్నికల్లో ఖర్చు చూపని 991 మందికి షోకాజ్ నోటీసులను జారీ చేసిన ఎన్నికల కమిషన్ వారిలో 9 మంది వివిధ కారణాల వల్ల మృతి చెందగా మిగత 982 మందిని వచ్చే ఎన్నికలకు అనర్హులుగా ప్రకటిస్తూ శనివారం షాక్ ఇచ్చింది. ఇదే విషయమై ఈ నెల 4న సాక్షిలో ‘బ్యాన్’ పేరిట నోటీసుల పర్వంపై ముందస్తు కథనాన్ని ప్రచురించిన విషయం విదితమే. ఈ క్రమంలో పోటీకి అనర్హులుగా తేలిన వారిలో అత్యధికం బెజ్జంకి, హుస్నాబాద్ ప్రాంతాలకు చెందిన వారే ఉన్నారు. ఎన్నికల కమిషన్ వేటు పడిన వారిలో 105 మంది ఓటమి చెందిన సర్పంచ్‌లు, 699 మంది ఓటమి చెందిన వార్డు సభ్యులు ఉండగా మిగతా 179 మంది పదవిలో కొనసాగుతున్న వార్డు మెంబర్లు. వీరంతా వచ్చే ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. భవిష్యత్తులో జరిగే పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోటీకి వీరు అర్హత కోల్పోయారు. ఇదే విషయాన్ని డీపీఓ సురేష్ ధ్రువీకరించారు.

మిషన్ రెడీ

▶మొదటిపేజీ తరువాయి

దశలుగా చెరువులను విభజించి మిషన్ కాకతీయ పనులు ప్రారంభించారు. ఈ చెరువుల్లో పూడిక తీత, చెరువు కట్ట, తూములు, మత్తడి నిర్మాణాలు, మరమ్మతులకు దశల వారీగా నిధులు మంజూరు చేశారు. జిల్లాలో మొదటి విడతలో 48,436 ఎకరాల ఆయకట్టుకు ఆధారమైన 845 చెరువులను ఎంపిక చేశారు. వీటి కోసం రూ.17227.47 లక్షలు వెచ్చించారు. రెండవ దశ పనుల్లో భాగంగా 30,756 ఎకరాల ఆయకట్టుకు నీరందించే 675 చెరువులను ఎంపిక చేశారు. ఇందుకోసం రూ.16690.97 లక్షలు కేటాయించారు. వీటిలో 445 చెరువుల్లో పూడిక తీశారు. మూడవ దశ పనుల్లో భాగంగా గత వేసవిలో 22,784.93 ఎకరాలకు నీరందించే 335 చెరువులను ఎంపిక చేశారు. చెరువుల మరమ్మతు కోసం రూ. 11,090.93 లక్షలు కేటాయించారు. వర్షాలకు చెరువుల్లో జలకళ ఉట్టిపడింది. వీటికితోడు తపాస్‌పల్లి రిజర్వాయర్ కాల్వలకు మరమ్మతులు చేయడంతో కరువు ప్రాంతంగా ఉన్న సిద్దిపేట జిల్లాను గోదావరి జలాలు ముద్దాడాయి. తాజాగా నాలుగో విడత పనులకు శ్రీకారం చుట్టారు.

నియోజకవర్గాల వారీగా..

జిల్లాలో మూడు విడతల పనుల ద్వారా పూడికతీత, మరమ్మతులు చేయగా మిగిలిన 630 చెరువులు, కుంటలను నాలుగో విడత పనుల కోసం జిల్లా అధికారులు ప్రతిపాదించారు. ఇందులో ముందస్తుగా సిద్దిపేట నియోజకవర్గంలో 49 చెరువులకు రూ.11.38 కోట్లు, హుస్నాబాద్ నియోజకవర్గంలో 29 చెరువులకు రూ.7.84 కోట్లు, చేర్యాల (జనగామ) నియోజకవర్గంలో 28 చెరువులకు రూ.5.74 కోట్లు, దుబ్బాక నియోజకవర్గంలో 36 చెరువులకు రూ.6.26 కోట్లు, బెజ్జంకి (మానకొండూరు)లోని 25 చెరువులకు రూ.4.36 కోట్లు చొప్పున విడుదల చేశారు.

నాలుగో విడతో నిధుల కేటాయింపు ఇలా.. (రూ.లక్షల్లో)

నియోజకవర్గం	చెరువులు	నిధులు
సిద్దిపేట	49	1,138.12
హుస్నాబాద్	29	784.54
చేర్యాల(జనగామ)	28	574.58
దుబ్బాక	36	626.59
బెజ్జంకి(మానకొండూరు)	25	436.46
మొత్తం	167	3,560.29

ఇక సిరులపేట: మంత్రి హరీశ్‌రావు

ఇంతకాలం ప్రజలు సాగు, తాగునీటికి ఇబ్బంది పడ్డారు. బోర్లు వేసి బోర్లాపడి అప్పుల పాలయ్యారు. చేసిన అప్పులు, కుటుంబ బాధ్యతలు నిర్వహించేందుకు దుబాయ్, మస్కట్ ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారు. ఆ కష్టాలు తీరాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. అందుకోసం తెలంగాణ ప్రాంతంలోని ప్రధాన నీటి వనరులు కాకతీయుల కాలం నాటి చెరువులు. వాటిని పునరుద్ధరించాలని భావించాం. ఇప్పటికే మూడు విడతలుగా పనులు పూర్తి చేశాం. దీంతో గతం కన్నా భూగర్భ జలాలు పెరిగాయి. నాలుగో విడత కూడా పనులు ప్రారంభిస్తున్నాం. జిల్లాలో గోదావరి జలాల గలగలల సవ్వడి ప్రతిధ్వనించాలనే ఆలోచనతో కాళేశ్వరం పనుల వేగం పెంచాం. రిజర్వాయర్ల భూసేకరణ పూర్తి కావచ్చింది. వచ్చే ఏడాది గోదావరి నీరు జిల్లాలో పారుతాయి. ఏడాదిలో జిల్లాలో అన్ని చెరువులు పునరుద్ధరిస్తాం. అప్పుడిక వర్షాలతో పని లేదు. జిల్లా కోనసీమను తలదన్నుతుంది. సిద్దిపేట సిరులపేట అవుతుంది.

Weekend

Pravasi Bharatiya Divas
Ministry of External Affairs
Government of India

తెలంగాణ ఆడపడుచులు ఉన్నత చదువులు చదివి.. ఉద్యోగాల నిమిత్తం విదేశాల్లో స్థిరపడినా జన్మనిచ్చిన గ్రామాలకు చేయూత అందిస్తున్నారు. పల్లె కుటుంబాల నేపథ్యం, చిన్ననాటి జ్ఞాపకాలు మరచిపోకుండా తమ ప్రాంత విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ.. గ్రామాల్లో ప్రాథమిక విద్య బలోపేతం కోసం డిజిటల్ విద్యా బోధనకు శ్రీకారం చుడుతున్నారు. అంతేకాదు తెలంగాణ సంస్కృతిని నలుదిశలా వ్యాప్తి చెందేలా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నారు.

- పుట్టిన ఊరును మరువని ఆడపడుచులు
- విదేశాల్లో బతుకమ్మ సంబరాల నిర్వహణ
- చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి చేయూత

తెలంగాణం


లండన్‌లో బతుకమ్మలతో తెలంగాణ ఆడపడుచులు

జనగామ కల్యాణి (అమెరికా)


హుస్నాబాద్‌రూరల్:

హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన జనగామ నారాయణరావు కుమార్తె కల్యాణి దంపతులు అమెరికాలో వైద్యవృత్తిలో స్థిరపడ్డారు. కల్యాణి తండ్రి నారాయణరావుది పేద కుటుంబం. అయినప్పటికీ ఆమెను కష్టపడి డాక్టర్‌ని చేశారు. కల్యాణి అమెరికాలో ఉన్నత చదువులు చదివి అక్కడే స్థిరపడ్డారు. తండ్రి ఆశయాలు నెరవేర్చేందుకు గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆమె ప్రొజెక్టర్ అందించడంతో పాటు ఆంగ్లమాధ్యమంలో డిజిటల్ విద్యా బోధనకు కృషి చేస్తున్నారు. నాన్న సూచన మేరకు 4, 5, 6, 7 తరగతుల్లో ప్రతిభ చూపించే విద్యార్థులకు ఏటా రూ.10 వేల నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. భవిష్యత్తులోనూ పుట్టిన ఊరు అభివృద్ధికి మరింత సేవా చేస్తానని కల్యాణి చెబుతున్నారు.

‘టాక్’ అధ్యక్షురాలిగా...

కట్కూర్ గ్రామానికి చెందిన శ్రీమతి కంది పవిత్రారెడ్డి తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్‌డమ్ (టాక్) అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా అక్కడే స్థిరపడ్డారు. తెలంగాణ ఉద్యమంలోనూ పాల్గొన్న పవిత్రారెడ్డి.. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బతుకమ్మ ఉత్సవాలను తెలంగాణ అసోసియేషన్ తరుపున ఘనంగా నిర్వస్తున్నారు. వరంగల్ రూరల్ జిల్లా దిగ్గొండి మండలం తిమ్మంపేట గిరిజన తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ అందించారు. పుట్టిన ఊరు అక్కన్నపేట మండలం కట్కూర్. అక్కడి పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ అందించారు. అదే గ్రామానికి చెందిన పేద విద్యార్థి సివిల్ కోచింగ్ కోసం రూ.15 వేల ఆర్థిక సహాయం చేశారు.


లండన్‌లో బతుకమ్మతో పవిత్రారెడ్డి, టాక్ అధ్యక్షురాలు


గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో కల్యాణి అందించిన ప్రొజెక్టర్


విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న జె.నారాయణరావు


కట్కూర్‌లో పేద విద్యార్థికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్న పవిత్రారెడ్డి

జనవరి 9: ప్రవాస భారతీయ దినోత్సవం

సునీతారెడ్డి సేవ

- విదేశీగడ్డపై బతుకమ్మ
- ఆటను పరిచయం చేసిన ఎన్ఆర్ఐ

మహిళలతో సునితారెడ్డి


జగదేవ్‌పూర్(గజ్వేల్): తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆఫ్ సింగపూర్(టీసీఎస్ఎస్) ఆధ్వర్యంలో సింగపూర్ తెలుగు సమాజం(ఎస్‌టీఎస్) సహకారంతో జరిగిన బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ ప్రవాస స్త్రీ శక్తి అవార్డు గ్రహీత(అలిరాజ్‌పేట) సునీతారెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగరీత్యా ఆమె అమెరికాలో స్థిరపడ్డారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఏటా బతుకమ్మ పండుగను అక్కడున్న తెలుగు వారితో కలిసి ఘనంగా నిర్వహిస్తున్నారు. క్రమంలో గత ఏడాది అమెరికా తెలంగాణ అసోషియేషన్ ఆమెకు ప్రవాస స్త్రీ శక్తి అవార్డు అందించారు. గతేడాది సెప్టెంబర్ 23వ తేదీన 1500 మందితో కలిసి బతుకమ్మ నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ ఆడబిడ్డలతో పాటు పంజాబీలు, సింగపూర్‌లో స్థిరపడిన తమిళలు పాల్గొన్నారు. సింగపూర్‌లోని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తున్న సునీతారెడ్డిని ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అభినందించారు.


సునీతారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

Weekend

జనవరి 9: ప్రవాస భారతీయ దినోత్సవం

పుట్టిన ఊరికి సేవ చేయాలని..



నర్సాపూర్: పుట్టి, పెరిగిన ఊరును మరువకూడదు అంటారు. అందుకే సేవ చేయాలని అనుకున్నా. నా కూతురు జెన్యా పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళలకు కుట్లు, అల్లికలు నేర్పిస్తున్నా. హైదరాబాద్‌లో యువతీ, యవకులకు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నా.

– శ్వేతారెడ్డి, జెన్యా ఫౌండేషన్ చైర్మన్

నర్సాపూర్‌లో కలెక్టర్ రోనాల్డ్‌రోస్‌చే కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్వేతారెడ్డి(ఫైల్)

నా వంతుగా సహకారం



కోహీర్(జహీరాబాద్):పుట్టి, పెరిగిన సొంత గ్రామానికి సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉంది. మా తమ్ముడు వెంకట్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. గ్రామంలో బస్‌షెల్టర్ నిర్మించాం. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందచేస్తున్నాం. గ్రామంలో నిర్వహించే అభివృద్ధికి ఎప్పుడూ మా సహకారం ఉంటుంది.

– చెర్ల అంజిరెడ్డి

గ్రామంలో నిర్మించిన బస్‌షెల్టర్, (ఇన్‌సెట్‌లో) చర్ల అంజిరెడ్డి

స్వంతూరి సేవలో..

వారంతా మారుమూల పల్లెల్లో జన్మించి.. మట్టి వాసనల మధ్య పెరిగారు. కష్టపడి ఉన్నత చదువులు చదివి.. విదేశాలలో స్థిరపడ్డారు. దశాబ్దాలుగా కన్న ఊరికి, బంధువులకు దూరంగా ఉంటున్నారు. అయినా, మాతృభూమిపై ప్రేమను చాటుతూనే ఉన్నారు. సంపాదించిన దాంట్లో కొంత భాగం గ్రామాభివృద్ధికి, పేద విద్యార్థుల కోసం ఖర్చు చేస్తున్నారు. సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి తదితర అంశాల్లో గ్రామాలకు చేయూత అందిస్తున్న ప్రవాస భారతీయులపై ప్రత్యేక కథనాలు..

– సాక్షి, నెట్‌వర్క్

ఎన్‌ఆర్‌ఐ శ్వేతారెడ్డి ‘శిక్షణ’

- మహిళలు, యువతులకు కుట్టు, కంప్యూటర్ విద్య
- రెండేళ్లుగా నర్సాపూర్‌లో శిక్షణ కేంద్రం నిర్వహణ
- భర్తతో కలిసి అమెరికాలో ఉద్యోగం చేస్తూ సేవలు



శిక్షణ కేంద్రంలో కుట్టు పని నేర్చుకుంటున్న మహిళలు

నర్సాపూర్: భర్తతో కలిసి అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉద్యోగం చేస్తూ.. సొంత ఊరికి సేవ కొంతైనా సేవ చేయాలన్న లక్ష్యంతో స్థానిక మహిళలు, యువతుల కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు శ్వేతారెడ్డి. ఇందుకు సంబంధించిన వివరాలు..

నర్సాపూర్‌కు చెందిన నీరంజన్‌రెడ్డి, రాజమణి దంపతులకు ముగ్గురు సంతానం. మొదటి సంతానం శ్వేతారెడ్డి. భర్త జగదీశ్వర్‌రెడ్డితో కలిసి అమెరికాలోని కాలిఫోర్నియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. కాగా, పుట్టి పెరిగిన ఊరికి సేవా చేయాలన్న తలంపుతో తన పెద్ద కుమార్తె జెన్యా పేరిట 2016 మేలో ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. నర్సాపూర్‌తో పాటు హైదరాబాద్‌లో సైతం సేవా కార్యక్రమాలకు అదే సంవత్సరంలో శ్రీకారం చుట్టారు.


నర్సాపూర్‌లో కుట్టు శిక్షణ కేంద్రం

ఆసక్తి ఉన్న యువతులు, మహిళల కోసం జెన్యా ఫౌండేషన్ నర్సాపూర్‌లో 2016 మే 28న కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ని అప్పటి కలెక్టర్ రోనాల్డ్‌రోస్ ప్రారంభించారు. ఇటీవల కంప్యూటర్‌పై ప్రాథమిక శిక్షణ సైతం అందజేస్తున్నారు. అంతే కాదు హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో యువతీ, యువకులకు స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులు, కెరీర్ డెవలప్‌మెంట్ గైడెన్స్‌పై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు.

ఐదు బ్యాచ్‌లకు శిక్షణ

నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో ఇప్పటి వరకు ఐదు బ్యాచ్‌లకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. ఇక్కడ నర్సాపూర్‌కు చెందిన ఇద్దరు మహిళలను శిక్షకులుగా నియమించారు. ఒకరు కుట్టు పని నేర్పిస్తుండగా.. మరొకరు కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారు. కాగా, కుట్టు శిక్షణలో ఒక్కో బ్యాచ్‌లో 30 మంది మహిళలకు నాలుగు నెలల పాటు తర్ఫీదు ఇస్తున్నారు. ఇందుకోసం కేంద్రంలో నాలుగు కుట్టు మిషన్లు ఏర్పాటుచేశారు. కంప్యూటర్ శిక్షణలో సైతం పలువురు యువతులు చేరారు.

శిక్షణ బాగుంది



కుట్టు శిక్షణను మహిళలు, యువతులు ఆసక్తితో నేర్చుకుంటున్నారు. ఒక్కో బ్యాచ్‌లో 30 మందికి శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికి ఐదు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చాం. మొదటి, రెండో బ్యాచ్‌ల్లో శిక్షణ పొందినవారు తమ ఇళ్లల్లోనే దుస్తులు కుడుతూ ఆర్థికంగా ఎదుగుతున్నారు.

– రజని, కుట్టు శిక్షకురాలు

చాలామందికి ఆసక్తి



శిక్షణ కేంద్రంలో బట్టల కటింగ్, కుట్లు, అల్లికలు బాగా నేర్పుతున్నారు. ఉచితంగా నేర్పడంతో చాలామంది రావడానికి ఆసక్తి చూపుతున్నారు. నేను రెండు నెలలుగా ఇక్కడ శిక్షణ పొందుతున్నా. కొంత పని వచ్చింది. ఉచితంగా నేర్పిస్తున్నందుకు శ్వేతారెడ్డికి కృతజ్ఞతలు.

– అఫియా నిషాద్, శిక్షణ పొందుతున్న యువతి



దుస్తుల కటింగ్ నేర్చుకుంటున్న మహిళలు

Pravasi Bharatiya Divas

చిరాగ్‌పల్లికి ‘ఉజ్వల’ భరోసా

సొంతూరికి సేవలందిస్తున్న ఉజ్వల్‌రెడ్డి



ప్రభుత్వ పాఠశాలకు ల్యాప్‌టాప్‌లు బహూకరణ

జహీరాబాద్: మండలంలోని చిరాగ్‌పల్లికి చెందిన ఎస్.ఉజ్వల్‌రెడ్డి స్వగ్రామానికి పలు సేవలందిస్తున్నారు. దశాబ్ద కాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉజ్వల్ రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. గ్రామంలో మంచినీటి సరఫరా కోసం మూడు ట్యాంకర్లు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయించారు. పలు దఫాలుగా ఆరు బోరు బావులు తవ్వించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మూడు ల్యాప్‌టాప్‌లు బహూకరించారు. రూ.2 లక్షల వ్యయంతో గ్రామంలో ఉన్న మురుగు కాల్వల వెంబడి ప్రహరీ నిర్మించారు. యువత కోసం యూత్ క్లబ్, ఆట సదుపాయాలు కల్పించారు. బూర్దిపాడ్ గ్రామంలోని పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులు మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్లేట్లు అందించారు. మాడ్గి, చిరాగ్‌పల్లి, బూర్దిపాడ్ గ్రామాల్లో ప్రార్థనా మందిరాల కోసం ఆర్థిక సహాయం అందించారు. బూర్దిపాడ్ గ్రామానికి చెందిన టాపర్ విద్యార్థులకు ఏటా స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నారు. అంతే కాకుండా చిరాగ్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. చిరాగ్‌పల్లి గ్రామంలో వంద మందికి గ్యాస్ కనెక్షన్లు అందించారు.

మరిన్ని సేవలు



గ్రామానికి మరిన్ని సేవలు అందిస్తా. సేవా కార్యక్రమాలతోనే జీవితానికి సార్థకత చేకూరుతుంది. అమెరికాలో స్థిరపడినా సొంతూరిపై మమకారంతో ఈ సేవాకార్యక్రమాలు చేస్తున్నా. మా గ్రామస్తులు సంతోషంగా ఉండేందుకు నా వంతుగా అభివృద్ధి పనులు చేపడుతున్నా.

– ఉజ్వల్‌రెడ్డి



గ్రామంలో తవ్వించిన బోరును ప్రారంభిస్తున్న ఉజ్వల్‌రెడ్డి(ఫైల్)

‘చర్ల’ కుటుంబం ఔదార్యం

- గ్రామంలోని విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- బస్‌షెల్టర్ నిర్మాణంతో పాటు పలు సేవలు

కోహీర్(జహీరాబాద్): కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన ‘చెర్ల’ కుటుంబ సభ్యులు గ్రామంలో అభివృద్ధి పనులు, విద్యార్థుల చదువులపై దృష్టి పెట్టి అందరి మన్ననలు పొందుతున్నారు. గ్రామానికి చెర్ల రాంరెడ్డి, రత్నమ్మ దంపతులకు నలుగురు సంతానం. వారిలో వెంకట్‌రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. అంజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నారు. తండ్రి దివంగత చర్ల రాంరెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి సేవ చేయాలని వెంకట్‌రెడ్డి నిశ్చయించుకున్నారు. ఈక్రమంలో తన కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఐదేళ్ల క్రితం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఇద్దరిద్దరు చొప్పున ప్రతిభ చూపిన 10 మందిని ఎంపిక చేసి రూ.2,500 చొప్పున నగదు పురస్కారాలు అందిస్తున్నారు. అంతేకాకుండా పదో తరగతిలో మండలస్థాయిలో టాప్ ర్యాంక్ సాధిస్తే రూ.10 వేలు నగదు పురస్కారం ఇస్తామని వెంకట్‌రెడ్డి ప్రకటించారు. హరితాహారంపై విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మొక్కలు నాటిన విద్యార్థులకు రూ.500 ప్రోత్సాహక బహుమతిగా అందిస్తున్నారు. ఏటా ఆగస్టు 15న బిలాల్‌పూర్ పాఠశాలలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని.. విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు ప్రశంసాపత్రాలు, మిఠాయిలు పంచిపెడుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో 2015లో రూ.5 లక్షల వ్యయంతో బస్‌షెల్టర్ నిర్మించారు. గ్రామ శివారులోని పోచమ్మ ఆలయానికి ప్రహరీ నిర్మించారు. పాఠశాలలో నిర్వహించే అభివృద్ధి పనుల్లో 50 శాతం నిధులు అందజేస్తామని ‘చర్ల’ కుటుంబసభ్యులు హామీ ఇచ్చారు.

పోటీ పెరిగింది

‘చర్ల’ కుటుంబసభ్యులు ప్రోత్సాహక బహుమతులు అందచేయడంతో మా మధ్య పోటీ పెరిగింది. తరగతిలో టాపర్లుగా నిలిచినవారికి ఆగస్టు 15న నగదు పురస్కారాలు అందిస్తున్నారు. దీంతో అందరం పోటీ పడి మరీ చదువుతున్నాం. నేను కూడా పురస్కారం అందుకున్నా.

– అనూష, ఎనిమిదో తరగతి విద్యార్థిని





విద్యార్థులకు నగదు పురస్కారం అందచేస్తున్న చర్ల కుటుంబం

గ్రామాభివృద్ధిలో ‘నాగరాజు’





ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాగరాజు నిర్మించిన లైబ్రరీ

సిద్దిపేటజోన్/చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలం చెర్ల అంకిరెడ్డిపల్లికి చెందిన ఎర్రమరాజు నాగరాజు ప్రాథమిక విద్యాభ్యాసం గ్రామంలోనే కొనసాగింది. సిద్దిపేటలో పీయూసీ చేశారు. ఇదే సమయంలో వైద్య వృత్తిపై ఆసక్తితో మెడిసిన్‌లో చేరారు. 1971లో ఉస్మానియాలో ఎంబీబీఎస్ పూర్తి చేయడంతో పాటు కాకతీయ వర్సిటీ నుంచి ఎండీ పట్టా పొందారు. అనంతరం 1974లో అమెరికాలో సైక్రియాట్రిస్ట్ కోర్సు పూర్తి చేసి.. అక్కడే స్థిరపడ్డారు. ప్రభుత్వ వైద్యుడిగా సుదీర్ఘ కాలం పని చేసిన నాగరాజు.. పదవీ విరమణ పొందినప్పటికీ అమెరికాలోనే ప్రైవేటుగా సేవలు అందించారు. 1971లో అనాటమీ గోల్డ్ మెడలిస్టుగా ఉస్మానియా నుంచి అందుకున్నారు. నాగరాజు పెద్దమ్మాయి హైదరాబాద్‌లో, చిన్నమ్మాయి యూఎస్‌లో స్థిరపడ్డారు.


అనేక సేవా కార్యక్రమాలు

వైద్యుడిగా సంపాదనతో పాటు సంఘంలో పేరు ప్రఖ్యాతలు సంపాధించిన నాగరాజుకు అంకిరెడ్డిపల్లికి సేవ చేయాలని సంకల్పించారు. ఈక్రమంలో 1996లో గ్రామంలో ప్రైమరీ పాఠశాల కోసం తన వంతుగా రూ.60 వేలు వెచ్చించి అప్పట్లోనే స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామస్తులకు అంకితమిచ్చారు. రూ.16 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించారు. వందలాది మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు వైద్య సేవలు అందిస్తున్నారు. సిద్దిపేటలో తన గురువు వేముగంటి నర్సింహాచార్యులు పేరిట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.12 లక్షలతో మోడ్రన్ లైబ్రరీ ఏర్పాటు చేయించారు. జిల్లాలోనే ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ డిజిటల్ లైబ్రరీని మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు నిర్మించారు. దేవుడిచ్చిన దాంట్లో కొంత ఖర్చు చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందని నాగరాజు ‘సాక్షి’తో పేర్కొన్నారు.

‘డిజిటల్’ చదువులకు చేయూత



గుర్రాలగొందిలో డిజిటల్ తరగతి గది



కుటుంబంతో రాగి గంగారాం

సిద్దిపేటజోన్/చిన్నకోడూరు: రాగి గంగారాం ప్రాథమిక విద్యను చిన్నకోడూరు మండల పరిధిలోని గుర్రాలగొందిలో కొనసాగించి.. ఉన్నత విద్యను సిద్దిపేటలో కొనసాగించారు. ఉస్మానియాలో ఎంబీబీఎస్ పూర్తిచేశారు. పైచదువులకు అమెరికాలో అవకాశం రావడంతో అక్కడే స్థిరపడ్డారు. ఈక్రమంలో తాను పుట్టి పెరిగిన గుర్రాలగొంది గ్రామంపై మమకారంతో గంగారాం అమెరికా నుంచే గ్రామాభివృద్ధికి నిధులు అందజేస్తున్నారు. గ్రామంలో విద్యార్థుల కోసం రూ.16 లక్షలు వెచ్చించి.. డిజిటల్ తరగతి గదులు నిర్మింపజేశారు. అదేవిధంగా జిల్లాలో పలు కార్యక్రమాలు చేస్తున్నారు. విద్యార్థులకు పుస్తకాలు, పాఠశాలలకు బెంచీలు అందిస్తున్నారు.

బడికి ప్రొజెక్టర్ అందజేత

జగదేవ్‌పూర్(గజ్వేల్): చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయడంలో సంతృప్తి ఉందని సీఎం దత్తత గ్రామం నర్సన్నపేట గ్రామస్తుడు మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్, ప్రొజెక్టర్ అందించారు. ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ రాంచంద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పుట్టిన గ్రామానికి సేవ చేయాలన్న లక్ష్యంతో పాఠశాలకు కంప్యూటర్, ప్రొజెక్టర్ అందించానన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్నా.. గ్రామాభివృద్ధికి ఎప్పుడూ తన వంతుగా సహాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ టీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు గుండా రంగారెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.



పాఠశాలలో ప్రొజెక్టర్‌ను ప్రారంభిస్తున్న రాంచంద్రం తదితరులు

విద్యార్థులకు వెజ్ బిర్యానీ

'మక్తభూపతిపూర్'లో కొత్త మెనూ

మెదక్‌రూరల్: కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు తెలంగాణ విద్యాశాఖ మధ్యాహ్న భోజన మెనూలో మార్పులు తీసుకొచ్చింది. ఈ మేరకు మెదక్ మండలం మక్తభూపతిపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో మెనూలో మార్పులు జరిగాయన్నారు. దీంతో ప్రతి శనివారం వెజ్ బిర్యానీ అందిస్తామని చెప్పారు. ఇప్పటికే వారంలో మూడు ఉడకబెట్టిన గుడ్లు, కూరగాయలు భోజనం పెడుతున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ రాములు ఉన్నారు.



విద్యార్థులకు వెజ్ బిర్యానీ వడ్డిస్తున్న సిబ్బంది

నేడు గజ్వేల్‌లో 'అయుత ధర్మదీక్ష'

గజ్వేల్: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలనే డిమాండ్‌తో ఆదివారం గజ్వేల్‌లో టీఎస్‌సీపీఎస్ఈయూ (తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అయుత ధర్మ దీక్ష'ను విజయవంతం చేయాలని ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ కోరారు. శనివారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోపభూయిష్టమైన సీపీఎస్ విధానం వల్ల లక్షా 20 వేల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు అభద్రతాభావంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్పష్టం చేశారు.

అయుత దీక్షకు టీపీటీఎఫ్ మద్దతు



నిర్వహణ కమిటీ చైర్మన్ మల్లికార్జున్

సిద్దిపేట ఎడ్యుకేషన్: సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌సీపీఎస్ఈఏ అధ్వర్యంలో ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించే అయుత ధర్మదీక్షకు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు టీపీటీఎస్ జిల్లా అధ్యక్షుడు పొన్నమల రాములు, ప్రధాన కార్యదర్శి విజేయేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు టీపీటీఎఫ్ ఉద్యమిస్తుందని తెలిపారు.

ధర్మదీక్షకు తరలిరండి

గజ్వేల్‌రూరల్: సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించతలపెట్టిన 'అయుత ధర్మ దీక్ష'కు తరలి రావాలని తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర నాయకుడు నర్సిరెడ్డిలతో కలిసి మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ అనంతరం తీరని నష్టం వాటిల్లే ప్రమాదముందన్నారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి వీరేశం, చంద్రోజు శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.



వామ్మో.. వంకాయే..!

మిరుదొడ్డి(దుబ్బాక): పక్కనున్న చిత్రంలో కనిపిస్తున్నది సొరకాయ అనుకుంటే పొరపాటే! సొరకాయను తలపించేలా అరకిలోకు తక్కువ.. పావుకిలోకు ఎక్కువ బరువున్న ఈ వంకాయ ఆకట్టుకుంటోంది. మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని బోయిని మల్లేశం తన ఇంటి పెరట్లో కూరగాయల మొక్కలు పెంచుతున్నాడు. అందులో ఒక వంగ చెట్టుకు కాసిన కాయ సాధారణ సైజు కంటే.. ఎక్కువగా పెరిగి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

బెల్లం పట్టివేత

సిద్దిపేటటౌన్: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఓ దుకాణంలో నిల్వ ఉంచిన బెల్లంను సిద్దిపేట ఎక్సైజ్ పోలీసులు, టూటౌన్ పోలీసుల సహకారంతో విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్టు సిద్దిపేట ఎక్సైజ్ సీఐ చాణక్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. . సిద్దిపేటలోని శరభేశ్వరాలయంను ఆనుకొని ఉన్న షట్టర్ నంబర్ 19లో అక్రమంగా నిల్వ ఉంచిన 5916 కిలోల తెల్ల బెల్లంను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా బెల్లం నిల్వ ఉంచిన అరివెపల్లి హరికిషన్ తండ్రి గౌరిశంకర్ అనే నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ బెల్లంను ఇతర జిల్లాలకు ఎగమతి చేస్తున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. దాడులలో ఎస్ఐ నర్సింహులు, సిబ్బంది సత్యనారాయణ, జీవన్, అనీల్, గోపాల్, స్వామి, టూటౌన్ ఎస్ఐ సాంబయ్యగౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువును సందర్శించిన ఐబీ, రెవెన్యూ అధికారులు

ఎఫ్‌టీఎల్ చదునుపై పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు

చేర్యాల(సిద్దిపేట): నాగపురి గ్రామ కొండపోచమ్మ చెరువును పరిరక్షించాలంటూ గ్రామస్తులు చేపట్టిన ఆందోళనపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి.. చెరువును సందర్శించాలని అధికారులను ఆదేశించారు. దీంతో శనివారం చెరువును ఐబీ ఈఈ రవీందర్‌రెడ్డి, డీఈ స్వామిదాసు, ఏఈ శ్రీకాంత్, చేర్యాల తహసీల్దార్ అరుణ, ఆర్ఐ రంజిత్‌రెడ్డి, సర్వేయర్ మహేందర్, వీఆర్వో, వీఆర్ఏలు సందర్శించారు. చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా మట్టిని పోస్తున్న తీరు, మత్తడిని పరిశీలించారు. ఈఈ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కొండపోచమ్మ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలకు పాల్పడినా, అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టినా చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. దీనిపై కలెక్టర్ వెంకట్రామిరెడ్డికి నివేదిక అందజేస్తామన్నారు. కాగా, నాగపురి చెరువు శిఖం భూమి సర్వేనెంబర్ 831ని అనుకుని ఉన్న ఎఫ్‌టీఎల్ పరిధిలోని భూమిని కూసుగుండ్ల బాలకృష్ణారెడ్డి అక్రమంగా చదును చేయడంతో పాటు చెరువు మత్తడి పోయే ప్రాంతాన్ని తగ్గిస్తున్నాడంటూ ఐబీ డీఈ స్వామిదాస్ శనివారం కొమురవెల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలకృష్ణారెడ్డిపై 430, 431 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.



చెరువును పరిశీలిస్తున్న ఐబీ, రెవెన్యూ అధికారులు

రాంగ్ రూట్లో వచ్చి.. ఢీ

ఇద్దరికి తీవ్ర, ఒకరికి స్వల్ప గాయాలు





గాయాలైన దంపతులు కొమురవెళ్ళి అంజయ్య,సుజాత

కొండపాక (గజ్వేల్): రాజీవ్ రహదారిపై రాంగ్ రూట్లో వస్తూ కారును ఢీకొట్టగా ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని తిమ్మారెడ్డిపల్లి శివారులో శనివారం చోటు చేసుకుంది. 108 అంబులెన్సు సిబ్బంది కథనం మేరకు.. కొమురవెళ్ళి అంజయ్య (55), కొమురవెళ్ళి సుజాత (45) దంపతులు సుల్తానాబాద్ నుంచి హైదరాబాద్‌కు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో తిమ్మారెడ్డిపల్లి శివారులో గల రాజీవ్ రహదారిపై రాంగ్ రూట్లో వచ్చిన కారు కొమురవెళ్ళి అంజయ్య దంపతులు వెళ్తున్నకారును ఢీకొట్టింది. దీంతో ఆ దంపతులకు తీవ్ర గాయాలు కాగా కారు డ్రైవరు రాజుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను సిద్దిపేట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు 108 అంబులెన్సు సిబ్బంది రాజిరెడ్డి, రమేష్‌లు తెలిపారు.

అడవి పందుల దాడిలో పంట ధ్వంసం



తీగలకుంటపల్లిలో అడవి పందులు ధ్వంసం చేసిన వేరుశనగ పంట

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన కుక్కట్ల రాజయ్య అనే రైతుకు చెందిన వేరుశనగ పంటపై అడవి పందులు దాడిచేసి పంటను ధ్వంసం చేశాయి. బాధిత రైతు కథనం ప్రకారం కుక్కట్ల రాజయ్య తనకున్న రెండెకరాల్లో వేరుశనగ పంట సాగు చేశాడు. శుక్రవారం రాత్రి ఒక ఎకరం వేరుశనగ పంట పందుల దాడిలో పంట ధ్వంసం అయ్యింది. దీంతో రూ. 20వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. అలాగే అదే గ్రామానికి చెందిన మోతుకు కనకరెడ్డి అనే రైతుకు చెందిన 2ఎకరాల వేరుశనగ పంటను అడవి పందులు దాడిచేసి నాశనం చేశాయి. దీంతో అతడికి రూ. 30వేల వరకు నష్టం వటిల్లిందని వాపోయాడు. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం ఇవ్వలని రైతు కోరారు.

'మూడేళ్ల పాలన'పై కరపత్రం

విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): 'పాలకుడు మొద్దు నిద్రపోతే.. ప్రజల కంటి మీద కునుకుండదు. ముఖ్యమంత్రి అసమర్థుడైతే ప్రజలకు ముప్పు తప్పదు. అవినీతి రాజ్యమేలితే.. దొంగలు దొరలు అవుతారు, పాలకుడు సుఖానికి అలవాటు పడితే ప్రజలు కష్టాల పాలవుతారు.' అనే నినాదంతో శనివారం మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'మూడేళ్ల పాలన–ఒక నియంత' కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కంటే ముందు ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. విడతల వారీగా ఈ నెల 15 తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ హామీలను మండల ప్రజల ముందుంచుతామని తెలిపారు.

హామీలు నిలబెట్టుకోని ప్రభుత్వాలు

కేంద్ర ప్రభుత్వ ఎన్నికల మెనిపెస్టోలో పెట్టిన మూడు హామీలలో ముఖ్యమైనవి.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, దేశవ్యాప్తంగా బ్యాంక్ అకౌంట్‌దారుల ఒక్కో ఖాతాలో రూ.15 వేల రూపాయల జమ, వ్యవసాయ ఉత్పతులకు మద్దతు ధర ఇస్తామని చెప్పి.. విఫలమయ్యారని శశిధర్‌రెడ్డి తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మెనిపెస్టోలో పెట్టిన డబుల్ బెడ్‌రూమ్, ఏక కాలంలో రైతులకు రుణమాఫీ, దళితులకు మూడు ఎకరాల భూపంపిణీ, ఎస్టీ, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. అంతేకాకుండా కేజీ టు పీజీ ఉచిత నిర్బధ విద్య ఊసే లేదని పేర్కొన్నారు. ఎన్నికల మెనిపెస్టోలో లేని మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలకు 2016–17 బడ్జెట్‌లో రూ.1.80 వేల కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఇదిలా ఉండగా, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని శశిధర్‌రెడ్డి చెప్పారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేవలం సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాలకే వెళ్తున్నాయని విమర్శిం చారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అమరసేనారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆర్.పోచయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్, డీసీసీ కార్యదర్శి జి.విఠల్ తదితరులున్నారు.

వేములఘాట్ దీక్షలకు సంఘీభావం


దీక్షలో కూర్చున్న గ్రామస్తులను సన్మానిస్తున్న దృశ్యం

తొగుట(దుబ్బాక): సాగు భూమి, గ్రామాన్ని కాపాడుకునేందుకు వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన పోరాటానికి ఎన్ఆర్ఐ గంప వేణుగోపాల్ శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటాన్ని కొనసాగించడం గొప్ప విషయమన్నారు. ఈ పోరాటానికి లండన్ లోని ఎన్ఆర్ఐల మద్దతు ఉంటుందన్నారు. ప్రజలకు నష్టం జరుగకుండా ప్రాజెక్టులు నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న శ్రీశైలం, ఐలయ్య, మల్లయ్య, బాబు, మల్లారెడ్డిలను ఆయన సన్మానించారు.



నాకు నేనే సాటి..

మిరుదొడ్డి(దుబ్బాక): అందంలో నాకు నేనే సాటి అనుకుందేమో ఈ పక్షి.. ఓసారి అద్దంలో చూసుకుంటే పోలా అనుకుందేమో.. అంతే అక్కడే బైక్‌పై దాని దృష్టి పడింది. అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకుంటూ మురిసిపోయింది. అందం మనుషులకే సొంతం కాదు మాకూ.. అన్నట్టుగా ఆసాంతం రెక్కలు విప్పి తన ప్రతిబింబాన్ని అద్దంలో చూసుకుంటూ సంబరపడిపోతున్నట్టుగా ఉంది కదూ.. ఈ దృశ్యం అల్వాలలో కనిపించగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మంది.

నేరెళ్ల నిందితులపై చర్యలేవీ?

ప్రభుత్వ తీరుపై కోదండరామ్ ఆగ్రహం


పాదయాత్రగా వెళ్తున్న అఖిలపక్షం నాయకులు

సిద్దిపేటకమాన్: సిరిసిల్లా జిల్లా నేరెళ్ల ఘటనను సంబంధించిన వారిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై టీజేఏసీ చైర్మన్ కోదండరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తా నుంచి అఖిల పక్షం ఆధ్వర్యంలో నేరెళ్లకు పాదయాత్రగా వెళ్తున్న క్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి ఆయన మాట్లాడారు. నేరెళ్ల ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇసుక మాఫీయాదే హవా కొనసాగుతోందని విమర్శించారు. చాడ మాట్లాడుతూ మియాపూర్ భూ బాధితులకు ఇంత వరకు న్యాయం జరగలేదన్నారు. తమ్మినేని మాట్లాడుతూ కేసీఆర్ బంధువులే ఇసుక మాఫియాలో కీలకపాత్ర వహిస్తున్నారని చెప్పారు. నెరెళ్ల నిందితులపై ఇప్పటి వరకు ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకుల నల మాస కృష్ణ, మంద పవన్, బాబురావు, ఆముదాల మల్లారెడ్డి, రేవంత్‌కుమార్, సుకూరి ప్రవీణ్, వెంకటేశం, శ్రీను, గుర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పోలీసుల రాజ్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): రాష్ట్రంలో ప్రభుత్వం పోలీసుల రాజ్యాన్ని నడిపిస్తోందని టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. సిరిసిల్ల రాజన్న జిల్లా నేరెళ్ల ఘటనను నిరసిస్తూ సిద్దిపేట నుంచి చేపట్టిన పాదయాత్ర శనివారం మండలం మీదుగా సాగింది. రామంచ శివారులోని హనుమాన్ దేవాలయం వద్ద కోదండరాంతో పాటు పాదయాత్రలో పాల్గొన్న పలువురికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందన్నారు. పోలీసులు పౌరహక్కులను కాలరాస్తూ ఫ్రెండ్లీ పోలీస్ విధానానికి స్వస్తి చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, టీజేఏసీ నాయకులు, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ పాదయాత్రలో హుస్నాబాద్ శ్రేణులు


పాదయాత్రలో హుస్నాబాద్ సీపీఐ నాయకులు

హుస్నాబాద్: నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలని, ఇసుక మాఫియాను అరికట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు చేపట్టిన పాదయాత్రలో హుస్నాబాద్‌కు చెందిన సీపీఐ నాయకులు పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు కొయ్యడ సృజన్‌కుమార్ మాట్లాడుతూ ఇసుక మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఇసుక మాఫియాను అడ్డుకున్న నేరెళ్ల బాధితులపై దాడులు నిర్వహించినా వారిపై ఏలాంటి శిక్షను విధించలేదన్నారు. పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, జేఏసీ చైర్మన్ కోదండరామ్, సీపీఐ నాయకులు హన్మిరెడ్డి, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

దళితులపై దాడులకు నిరసనగా రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న దళిత సంఘం నాయకులు

హుస్నాబాద్: జాతీయ, రాష్ట్ర స్థాయిలో దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర దళిత సంఘం జేఏసీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర దళిత సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి మాట్లాడుతూ మహారాష్ట్రలో దళితులపై దాడులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడులకు నిరసనగా ఈ నెల 30న జిల్లా స్థాయిలో దళిత చైతన్య సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దళిత హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, దళిత సంఘం నాయకులు గడిపె కొమురయ్య, కొమ్ముల సంపత్, ఎలుకపెల్లి బాలు, గడిపె వీరయ్య పాల్గొన్నారు.

కుమ్మరి కులవృత్తిని ప్రభుత్వం ప్రోత్సహించాలి

శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రం

బెజ్జంకి(సిద్దిపేట): కుమ్మరి కులవృత్తిదారులకు ప్రోత్సాహకాలిచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీదరపల్లి చంద్రం పేర్కొన్నారు. సంఘం బెజ్జంకి మండల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్‌ను శనివారం ఆయన బెజ్జంకిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమ్మరులకు మట్టి దొరకడంలేదని, ప్రభుత్వమే మట్టి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మండల సంఘం అధ్యక్షుడు రామచంద్రం, కొంరయ్య, మల్లేశం, రాజ్‌కుమార్, శ్రీను, బాలయ్య, మల్లేశం, సంపత్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆకునూరు ఉప ఎన్నిక బరిలో ఐదుగురు

చేర్యాల(సిద్దిపేట): ఆకునూరు-1 ఎంపీటీసీ ఉప ఎన్నిక నామినేషన్ల ఉపసంహరణలు శనివారం ముగిశాయి. నామినేషన్ల ప్రక్రియ ముగిసే సమయానికి 9 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఉపసంహరణలకు చివరి రోజైన శనివారం కాంగ్రెస్ అభ్యర్థి సుంకరి శ్రీధర్, టీడీపీ అభ్యర్థులు బోయిని హరికృష్ణ, కోయినేని నర్సయ్య, టీఆర్ఎస్ అభ్యర్థి శిగుల్ల రాజు నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఐదుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. బరిలో నిలిచిన వారిలో శిగుల్ల నర్సమ్మ(టీఆర్ఎస్), తాటికొండ వేణుగోపాల్(కాంగ్రెస్), కంతుల రాజు(సీపీఐ), స్వర్గం శ్రీకాంత్ సీపీఐ(ఎం), అవ్వల్ శ్రీనివాస్(బీజేపీ) ఉన్నారు. ఎన్నిక ఈ నెల 11న జరగనుండడంతో అభ్యర్థులు శనివారం సాయంత్రం నుంచే ప్రచారాన్ని ప్రారంభించారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు జైన సత్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యారంగ సమస్యలతో పాటు ఉపాధ్యాయులపై సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జైన సత్యం అన్నారు. శనివారం చిన్నకోడూరులో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ రద్దు చేసేవరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా


రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గజ్వేల్‌రూరల్: అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ సమీపంలో హైదరాబాద్-ప్రజ్ఞాపూర్ మార్గంలో రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల యాదగిరి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగతో పాటు ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ రహదారిపై టైర్లను తగులబెట్టి నిరసన తెలుపుతున్న సమయంలో అక్కడికి చేరుకున్న ట్రాఫిక్ సీఐ శేషురామ్‌నాయక్ ఎమ్మార్పీఎస్ నాయకులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేశారు. గజ్వేల్ ఎస్ఐ-2 ప్రసాద్ వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ ఇన్‌చార్జి యాదగిరి, ఎంఎస్ఎఫ్ నాయకులు అంజయ్య, కృష్ణ, నరేష్, ప్రశాంత్, భాను, శ్రీకాంత్, శ్రీరాములు, మహేష్, శైలేష్ పాల్గొన్నారు.

మందకృష్ణమాదిగ అరెస్టు దారుణం

దుబ్బాకరూరల్: న్యాయబద్ధంగా ఉద్యమిస్తున్న మందకృష్ణమాదిగను ప్రభుత్వం అరెస్టు చేయడం దారుణమని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పెద్దమాతరి బాబుమాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దుబ్బాకలో విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేందుకు అఖిలపక్ష బృందాన్ని సీఎం కేసీఆర్ వెంటనే ఢిల్లీకి పంపించి ఒత్తిడి తేవాలన్నారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టేంత వరకు ఉద్యమిస్తామని తెలిపారు. మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వెండితెర



సిద్దిపేటలో..

హలో

వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

ఎంసీఏ

శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

2 కంట్రీస్

బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఎంసీఏ

సీతారామాంజనేయ

సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన



చేర్యాల(సిద్దిపేట): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల్యాగల యాదగిరి, కళాకారుల టీంలీడర్ జాగోరే రవి, కళాకారులు పిన్నింటి రత్నం, కె.రవిందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నంగునూరు(సిద్దిపేట): వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇవ్వడమే కాకుండా సాగు నీరందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జెడ్పీవైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. శనివారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ఇది జీర్ణించుకోలేక కొన్ని పార్టీలు తమ చలువతోనే కరెంటు వస్తోందని గొప్పలు చెప్పుకోవడం విడ్డురంగా ఉందన్నారు. ఆయన వెంట ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింలుగౌడ్, రైతు సంఘం మండలాధ్యక్షుడు బద్దిపడగ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నారని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. ఆయన వెంట మండల టీఆర్ఎస్ అధ్యక్షులు ములకల కనకరాజు తదితరులు ఉన్నారు.

కలెక్టర్ ఆకస్మిక పర్యటన

సిద్దిపేటటౌన్: సిద్దిపేట పట్టణ పరిధిలోని 27వ వార్డు కాళ్లకుంట కాలనీలో సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి శనివారం ఆకస్మికంగా పర్యటించి కాలనీలోని గల్లీ గల్లీ కలియతిరిగారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి పథకాలు కాళ్లకుంట కాలనీలోని ప్రజలకు క్షేత్రస్థాయిలో అందరికీ చేరేలా సమగ్ర సర్వే చేపట్టాలని డీపీవో సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలను ఆదేశించారు. పాత లేఅవుట్ మ్యాపుల విషయమై సిద్దిపేట తహసీల్దార్ పరమేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ఇది వరకే నిర్మించిన, కొనుగోలు చేసిన ఇళ్లకు అనుమతి పొందేలా సిద్దిపేట మున్సిపాలిటీని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాలనీ ప్రజలతో కాసేపు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్, ఇరిగేషన్ ఈఈ రవిందర్‌రెడ్డి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఏపీవో నర్సింగ్‌రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



కాలనీ మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్

Zone Guide

అయుత ధర్మదీక్షను విజయవంతం చేయండి

బెజ్జంకి(సిద్దిపేట): సీపీఎస్‌ను రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో ఆదివారం నిర్వహించే అయుత దీక్షకు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆసంఘం మండల అధ్యక్షుడు బాల్‌రాజు పిలుపునిచ్చారు. బెజ్జంకిలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో జరిగే సమావేశానికి ఉపాధ్యాయులు పెత్తఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2018 జూలైకి అమల్లోకి వచ్చేలా పీఆర్‌సీని ప్రతించాలని కోరారు. బదిలీలు, పదోన్నతులు పాతజిల్లాల ప్రకారంచేపట్టాలన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన అయుత ధర్మదీక్ష పోస్టర్‌లను శనివారం చిన్నకోడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రభాకర్, ప్రవీణ్‌లు మాట్లాడుతూ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు రేవతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాలు తలపెట్టిన అయుత ధర్మ దీక్షను జయప్రదం చేయాలని హెచ్ఎం నాగభూషణం పిలుపునిచ్చారు. టీఎస్‌సీపీఎస్ఈఈ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్మదీక్ష కరపత్రాన్ని శనివారం నంగునూరులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముకుందం, నాగరాజు, శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, వెంకటకృష్ణయ్య, చంద్రశేఖరశర్మ, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

తుంపర సేద్యం లాభదాయకం

చిన్నకోడూరు(సిద్దిపేట): తుంపర సేద్యం ద్వారా పంటలు సాగు చేస్తే తక్కువ నీటితో ఎక్కువ పంటలు సాగు చేయవచ్చని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డిలు సూచించారు. శనివారం మండల పరిధిలోని గోనేపల్లిలో రైతులకు సబ్సిడీపై అందించే స్ప్రింక్లర్ సెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మూర్తి బాల్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, రైతులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సమావేశం విజయవంతం చేయాలి

కొమురవెల్లి(సిద్దిపేట): శనివారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తాడెం రంజిత ఆధ్వర్యంలో జిల్లా నాయకులు తాడెం కృష్ణమూర్తి అధ్యక్షతన మున్నూరుకాపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల7న (నేడు) కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం నిర్మాణంకోసం నిర్మాణ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయకులు మల్లయ్య, ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి కేజీబీవీలో వైద్యశిబిరం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండల కేంద్రంలోని కేజీబీవీలో శనివారం ఆయుష్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుజాత మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నసీమున్నిసా, రాజమణి, కవిత, అజారుద్దీన్, రామచంద్రం, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

దళితులకు సర్కార్ పెద్దపీట

సిద్దిపేటజోన్: రాష్ట్ర ప్రభుత్వం దళిత వర్గాలకు పెద్దపీట వేస్తుందని జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య పేర్కొన్నారు. శనివారం మంత్రి నివాసంలో కౌన్సిలర్‌లు గ్యాదరి రవి, సాకి బాల్‌లక్ష్మిఆనంద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిద్దిపేట ప్రాంతానికి చెందిన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమన్నారు.ఈ సమావేశంలో దళిత నాయకులు భీమసేన, మేరుగు మహేశ్, రాగుల చంద్రం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

సిద్దిపేటరూరల్: నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్‌కు చైర్మన్‌గా ఎన్నికైన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను కలిసిన ఎంపీపీపలు ప్రజాప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్ర యాదయ్య, తడ్కపల్లి గ్రామ సర్పంచ్ బాల్‌నర్సయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్యార యాదగిరి, పెద్ది భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం

సిద్దిపేట ఎడ్యుకేషన్: తెలంగాణ ప్రభుత్వం ఉర్దూ భాషకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియోద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు సాలార్ మిల్లర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ బాసిర్ సాది, కార్యదర్శి మునీరోద్దీన్, కోశాధికారి నవీద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సహకారంతోనే ఉత్తమ ఫలితాలు

నంగునూరు(సిద్దిపేట): శనివారం నంగునూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ దేశిరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణతశాతం పెరగాలంటే తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. హెచ్ఎం నాగభూషణం, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయ ఫేస్4లో 3.67కోట్లు మంజూరు

బెజ్జంకి(సిద్దిపేట): మిషన్ కాకతీయ 4వ విడతలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రతిపాదనల మేరకు రాష్ట్ర భారీనీటి పారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు మండలంలోని పలు చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణానికి మూడు కోట్ల అరువై ఏడు లక్షల అరువై ఎనిమిదివేల రూపాయలు మంజూరైనట్లు బెజ్జంకి జెడ్పీటీసీ శరత్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధుల మంజూరుకి సహకరించిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే బాలకిషన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానంతో ప్రాణాలు రక్షించవచ్చు

సిద్దిపేట ఎడ్యుకేషన్: రక్తానికి ప్రత్యామ్నాయం లేదని రక్తదానంతో ప్రాణాలను నిలపొచ్చని, రక్తం ఇచ్చిన వారిలో రోగనిరోధకశక్తి పెరుగుతుందని మెడికల్ ఆఫీసర్ రామ్మోహన్ అన్నారు. శనివారం సిద్దిపేట భారత్‌నగర్‌లోని అంబిటస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురి నుంచి 35 యూనిట్లరక్తాన్ని సేకరించి జిల్లా ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌కు పంపించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

డా॥ రామ్మోహన్

అంశం: రక్తనిల్వలు

బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి, జిల్లా ఆస్పత్రి



సిద్దిపేటకమాన్:

సాక్షి: బ్లడ్‌బ్యాంకుకు రక్తం యూనిట్లను ఎలా సేకరిస్తున్నారు?

డాక్టర్: జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసి అవసరమైన రక్త యూనిట్లను సేకరిస్తున్నాము.

సాక్షి: ప్రతి నెల ఎన్ని యూనిట్ల రక్తాన్ని సేకరిస్తున్నారు?

డాక్టర్: వివిధ రకాల కార్యక్రమాల ద్వారా క్యాంపులను ఏర్పాటు చేసి ప్రతినెల 200 యూనిట్ల వరకు రక్తాన్ని సేకరిస్తున్నాము.

సాక్షి: సేకరించిన రక్తాన్ని ఏం చేస్తారు, ఎలా భద్రపరుస్తారు?

డాక్టర్: సేకరించిన రక్తాన్ని సిద్దిపేట కేంద్రంలో మొదటగా గ్రూపింగ్ చేసి గ్రూపులవారీగా విడదీస్తారు. తర్వాత రక్తనిధి కేంద్రంలో భద్రపరిచి అవసరాన్ని బట్టి రోగులకు ఇస్తాము.

సాక్షి: ఈ కేంద్రంలో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారు?

డాక్టర్: ఈ రక్తనిధి కేంద్రంలో ఒక టెక్నికల్ సూపర్‌వైజర్, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, నలుగురు ల్యాబ్ టెక్నీషియన్లు, ఒక అటెండర్‌తో కలిపి మొత్తం 8 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

సాక్షి: ప్రజలకు మీరిచ్చే సలహాలు, సూచనలు?

డాక్టర్: అత్యవసర సమయంలో రక్తం అవసరమున్న వారు జిల్లా ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

'భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..'



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.



6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్ఠా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం

సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం

నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషింతుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. **పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!**

పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహరించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వాపనమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహాజన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**

రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.

శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'. రాయల ఆస్థానంలో ఉండి కూడా 'రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**

అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి

జీవిత కాలం: 17వ శతాబ్దం

(**మూలం:** భర్తృహరి – సంస్కృతం)

ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**

రాసిన శతకం: దాశరథి శతకం

జీవిత కాలం: 17వ శతాబ్దం

కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందినవారు. ఈయన 'భక్త రామదాసు'గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**

రాసిన శతకం: నరసింహ శతకం

జీవితకాలం: 18వ శతాబ్దం

కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహ, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. 'ధర్మపురి రామాయణం' అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.

5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**

రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం

గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన 'కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానం' అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. 'అవధాని శశాంక, ఆశుకవితా కేసరి' అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**

రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం

నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన 'శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం' అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. 'శతక మధురిమ' పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు (మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1. భండన | భీముఁడా | ర్తజన | బాంధవుఁ
∪ I I | ∪ I ∪ | I I I | ∪ I I
డుజ్వల | బాణతూ | ణకో
∪ I I | ∪ I ∪ | I ∪

పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2. ఊరూరం | జనులె | ల్ల భిక్ష | మిడరో
∪ ∪ ∪ | I I ∪ | I ∪ I | I I ∪
యుండంగ | హల్గల్గ | వో
∪ ∪ I | ∪ ∪ I | ∪

పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించే వారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

అధికారులతో సీపీ టెలికాన్ఫరెన్స్

సిద్దిపేటఅర్బన్: పోలీసు కమిషనరేట్‌లో సీపీ శివకుమార్ పోలీసు అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ డీజీపీ ఆదేశాలతో కమిషనరేట్ పరిధిలో ఉన్న నేరస్తుల సమగ్ర సర్వే డాటా ద్వారా పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. సేకరించిన డాటాను ఈ నెల 15లోపు కమిషనరేట్‌కు పంపించాలని ఆదేశించారు. అలాగే టీఎస్ కాప్ మొబైల్‌యాప్‌కు సంబంధించిన వివరాలు కూడా పంపించాలన్నారు. పోలీసు స్టేషన్లలో, సర్కిల్, ఏసీపీ కార్యాలయాల్లో మెయింటెనెన్స్ గురించి బడ్జెట్ వివరాలు పంపాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీలు నర్సింహారెడ్డి, ప్రభాకర్, ఏసీపీ రామేశ్వర్, ఏఓ ఈశ్వర్, సూపరింటెండెంట్ రామారావు, వెంకటేశం పాల్గొన్నారు.



టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీపీ శివకుమార్

సిద్దిపేటకు ఇక పర్యాటక శోభ

- రంగనాయక సాగర్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దాలి
- మినీ ట్యాంక్‌బండ్‌పై శిల్పారామం ఏర్పాటు
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

సిద్దిపేటటౌన్: సిద్దిపేట జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కలెక్టర్ వెంకట్రామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. సిద్దిపేట జిల్లాకు తలమానికంగా ఉండేలా రంగనాయకసాగర్ ప్రాంతాన్ని అత్యున్నత ప్రమాణాలతో కూడిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని, కోమటి చెరువు వద్ద శిల్పారామం ఏర్పాటుకు ప్రణాళికను 15 రోజుల్లోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో జేసీ పద్మాకర్, అర్బన్ ప్లానింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్, డీఆర్వో చంద్రశేఖర్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ వసంతకుమారి, ఇరిగేషన్ ఈఈ ఆనంద్‌లతో కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. మినీట్యాంక్ బండ్-కోమటి చెరువు వద్ద శిల్పారామం ఏర్పాటు చేసి టూరిజం స్పాట్‌గా మార్చేందుకు కావాల్సిన మాస్టర్ ప్లాన్‌ను మరో 15 రోజుల్లో సిద్ధం చేయాలని అర్బన్ ప్లానింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మించే జలాశయాల వద్ద టూరిజం స్పాట్‌ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, వీకెండ్ స్పాట్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అలాగే జలాశయాల ప్రాంతంలో స్పోర్ట్స్ గ్యాలరీ, వాటర్‌గేమ్స్ ఇతరత్రా చిన్నారుల ఆట స్థలాలను నిర్మించాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేట జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా పర్యాటక కేంద్రాలు నిర్మాణాలు చేపట్టాల్సిన చోట వాటికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని డీఆర్వో చంద్రశేఖర్, ఇరిగేషన్ ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు జేసీ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్, రిటైర్డ్ ఆర్డీవో మనోహర్‌తో కలిసి జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై చర్చించారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట తహసీల్దార్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




సమీక్షలో అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

అనాథ యువతికి కలెక్టర్ భరోసా

సిద్దిపేటటౌన్: తల్లిదండ్రులు లేక తోబుట్టువులు ఉన్నా పట్టించుకోని గుండెల్లి భాగ్యకు కలెక్టర్ వెంకట్రామిరెడ్డి తానున్నానంటూ భరోసానిచ్చారు. చిన్నకోడూరు మండలం కస్తూరిపల్లికి చెందిన భాగ్య తల్లి హన్మవ్వ 2009లో, తండ్రి ఐలయ్య 2012లో మృతి చెందారు. భాగ్య అన్న రాజును చిన్నప్పుడే వాళ్ల అమ్మమ్మ దత్తత తీసుకుంది. తన తమ్ముడు బాలకిషన్ సైతం ఆత్మహత్య చేసుకోవడంతో భాగ్య ఒంటరిగా మిగిలింది. భాగ్య అక్క బాలలక్ష్మికి తల్లిదండ్రులు ఉన్నప్పుడే పెళ్లి చేశారు. ఇప్పుడు భాగ్య తాతతో కలిసి ఊరిలోనే ఉంటోంది. ఈ కష్టాల మధ్యే భాగ్య డీఈడీ పూర్తిచేసింది. ఉన్నత చదువులు చదవాలని ఉన్నా పేదరికం అడ్డురావడంతో దిక్కుతోచని స్థితిలో ఉంది. ఇది తెలుసుకున్న జిల్లా కలెక్టర్ స్పందించి భాగ్యను తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని ఆమె ఉన్నత చదువులకు అండగా తానుంటానని భరోసానిచ్చారు. ఆమె చదువు బాధ్యతలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతకుమారికి అప్పగించారు. ఉన్నత చదువుల్లో రాణించి కలెక్టర్ రుణం తీర్చుకుంటానని భాగ్య తెలిపింది.



భాగ్యవివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి



ప్రకృతి.. ఆవిష్కరణ

మిరుదొడ్డి(దుబ్బాక): ఒక మంచి దృశ్యం గీయాలంటే చిత్రకారుడికి ఏకాగ్రతతో పాటు ఆలోచన, అందుకు తగినట్టుగా రంగులు, కుంచె ఇలా ఒకటేమిటి ఎన్నో కావాల్సి ఉంటుంది. ఇన్ని ఉన్నా ఒక్కోసారి ఆ దృశ్యాలు అందరినీ ఆకట్టుకోవడం అరుదు. అయితే వీటన్నింటి అవసరం లేకుండానే అందరి మదిని దోచుకున్న 'ప్రకృతి' ఆవిష్కరణను ఎలా వర్ణించేది..? ఉదయభానుడి లేలేత కిరణాలతో సరికొత్త రంగుల్లో నీలాకాశం కనువిందు చేస్తే పులకించి ప్రకృతి అందానికి అద్దం పట్టింది ఓ జలాశయం. ఈ దృశ్యం ప్రతీ ఒక్కరినీ కట్టిపడేసింది. మండలంలోని బొమ్మరాజు చెరువులో శనివారం ఉదయం ఈ దృశ్యం కనిపించగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం

సిద్దిపేట ఎడ్యుకేషన్: పది కాలాల పాటు సేవలను గుర్తుంచుకునేలా పనిచేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి(డీఐఈఓ) డాక్టర్ నర్సింలు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్‌యూనిట్ అధ్వర్యంలో శనివారం అర్బన్ మండలం పొన్నాల మదిర గ్రామం కిష్టసాగర్‌లో ఏర్పాటు చేసిన శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వలంటీర్లు నిరక్షరాస్యత, పరిసరాల పరిశుభ్రత, ఎన్నికలు, ఓటింగ్ తదితర అంశాలపై ప్రజలకు అవగహన కల్పించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ పరకాల వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ భూసాని రాజమణి, ప్రోగ్రాం అధికారి సుధాకర్‌రెడ్డి, లెక్చరర్లు శ్రీనివాస్, కనకచంద్రం, గంగాధర్, రఘురాజ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఐఈఓ నర్సింలు

ఒలంపియాడ్‌లో సిద్దిపేట విద్యార్థి

రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం

సిద్దిపేట ఎడ్యుకేషన్: మై గురు అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పోటీల్లో సిద్దిపేట శ్రీవాణి పాఠశాల విద్యార్థి ఎల్. మహజన్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఇటీవల హైదరాబాద్‌లో గణిత, సామాన్యశాస్త్రంలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో 87 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. అనంతరం డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, సత్యంలు మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షల్లో రాణించేలా విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



అభినందిస్తున్న డైరెక్టర్

పంట చేలు నేలమట్టం


- ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం
- పరిహారం ఇవ్వాలని డిమాండ్

హుస్నాబాద్‌రూరల్: లక్షల పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే పంట చేతికి వచ్చే సమయంలో ట్రాన్స్‌కో అధికారుల నిర్వాకం వల్ల పంటలు నేల మట్టం అవుతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల గోడును పట్టించుకోని కాంట్రాక్టర్ పంట చేల నుంచి 132 కేవీ విద్యుత్ లైన్ పనులు చేసి పంటలను ధ్వంసం చేశాడు. గౌరవెల్లి ప్రాజెక్టు కోసం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నుంచి అక్కన్నపేట మండలం రేగొండ టన్నెల పవర్ హౌస్ వరకు 132 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఆరు నెలల కిందట టవర్స్ ఏర్పాటు చేసిన ట్రాన్స్‌కో అధికారులు ఇప్పుడు పంట చేతికొచ్చే సమయంలో వచ్చి విద్యుత్ లైన్లు వేయడం వల్ల విలువైన పంట చేలు మొత్తం ధ్వంసం అయి రైతులకు తీవ్ర నష్టం జరుగుతోంది. మరో రెండు నెలల్లో చేతికొచ్చే దశలో పంటలు ధ్వంసం కావడం వల్ల తమకు తీవ్ర నష్టం జరుగుతోందని రైతులు వాపోతున్నారు. పరిహారం ఇవ్వాలని రైతులు మొత్తుకున్నా సదరు అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ధ్వంసమైన పంటలను చూసి కుమిలిపోతున్నారు. కలెక్టర్ స్పందించి మా పంటలను పరిశీలించి పరిహారం ఇప్పించాలని కోరుతున్నారు.



ట్రాన్స్‌కో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ధ్వంసం అయిన మక్కజొన్న చేను

ఎకరాకు రూ. 40వేలు పెట్టుబడి



తోటపల్లి 10 ఎకరాలు కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తున్నా. కరెంట్ పనులు చేస్తున్నారని ఆరు నెలలు భూమి బీడుగానే ఉంచిన అప్పుడు పనులు చేయని అధికారులు ఇప్పుడు వచ్చి చేతుకు వచ్చి పంటను మొత్తం ధ్వంసం చేసిండ్రు.ఎకరాన 40వేల పెట్టుబడులు పెట్టి హైబ్రిడ్ మొక్కజొన్న పెట్టిన. మొత్తం తొక్కిపడేసిండ్రు. ఎకరాకు 60 వేల దిగుబడి వస్తుందని కంపెనీవాళ్లు చెప్పిండ్రు.ఈ దిగుబడితో కౌలు తీరుతుందని ఆశపడితే కరెంటోళ్లు వచ్చి పంట చేనును ధ్వంసం చేసిండ్రు. అప్పులు తీరకపోతే రోడ్డున పడతాం.

– పోలవేని సంపత్, తోటపలి

టెలీ షార్ట్‌ఫిలిం ట్రైలర్ ఆవిష్కరణ



ట్రైలర్‌ను ఆవిష్కరిస్తున్న సుద్దాల చంద్రయ్య

హుస్నాబాద్: హుస్నాబాద్ ప్రాంత కళాకారులు నిర్మించిన కేరాఫ్ కాంతయ్య టెలీ షార్ట్‌ఫిలిం ట్రైలర్‌ను నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య ఆవిష్కరించారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బొప్పరాజు లక్ష్మీకాంతారావు బంగ్లాలో టెలీ షార్ట్ ఫిలిం షూటింగ్ నిర్వహించారు. ఎవరు చేసిన తప్పులకు వారే అనుభవిస్తారనే కాన్సెప్ట్‌తో ఈ షార్ట్ ఫిలింను నిర్మించినట్లు కళాకారులు తెలిపారు. ఈ ప్రాంత కళాకారులు వెండి తెరకు పరిచయం చేసేందుకు ఈ ప్రాంత కళాకారులతో ఈ ఫిలింను తీసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలీ షార్ట్ ఫిలింలో నటించిన కళాకారులు రమేష్, సురేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



హలో సాక్షి..

సిద్దిపేట జోన్:	98665 53321
సిద్దిపేటటౌన్:	95424 25767
సిద్దిపేట అర్బన్/ క్రైం:	90109 09073
సిద్దిపేట ఎడ్యుకేషన్:	99859 16666
సిద్దిపేట రూరల్:	99899 92996
చిన్నకోడూరు:	97054 44264
నంగునూరు:	97053 47326
ప్రశాంత్‌నగర్:	86869 60064
సిద్దిపేటకమాన్:	98669 84788
బెజ్జంకి:	94405 01027
చేర్యాల:	80961 45250
కొమురవెల్లి:	95055 07605

public voice

సిద్దిపేటరూరల్: తమ సమస్యలను తీర్చాలని ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా అధికారుల మనసు కరగకా, తమ సమస్య తీరక సతమతమవుతున్నారు పట్టణ ప్రజలు. వారి యొక్క సమస్యలను తీర్చాలని సాక్షి ద్వారా డిమాండ్ చేస్తున్నారు.

ప్రజాధనం దుర్వినియోగం చేయొద్దు..



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా వేసిన సీసీ రోడ్లను ధ్వంసం చేసి పైపులైన్లను వేస్తున్నారు. దీనివల్ల ప్రజాధనం పెద్దమొత్తంలో వృథా అవుతుంది. ధ్వంసం అయిన ప్రదేశాల్లో తిరిగి సీసీ రోడ్లు నిర్మించకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు.

– చేర్యాల రామకృష్ణ, రాఘవాపూర్

'డబుల్' నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి



ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తుంది. నాసిరకం ఇసుకతో నిర్మిస్తుండడంతో ప్రభుత్వం కన్న కలలు నీరుగారి పోయేలా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే డబుల్‌బెడ్రూం ఇళ్లను నాణ్యతతో నిర్మించేలా చూడాలి..

–దండు ప్రభాకర్, లక్ష్మిదేవిపల్లి

ఆరోగ్యం పై అవగాహన పెంచాలి..



శీతాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని జనాలు ఎక్కువగా సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల టీచర్ల ద్వారా గాని, లేక ఏఎన్‌ఎమ్‌ల ద్వారాగాని ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన, పరిశుభ్రం తదితర అంశాలపై అవగాహన కల్పించాలి..

– పడిగే నాగరాజు, పెద్దలింగారెడ్డిపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

చలో సెల్ఫీ లేలో..

- కొత్త పుంతలతో పట్టణం
- చిహ్నాలుగా కళాత్మక నిర్మాణాలు
- సెల్ఫీ మోజులో అన్ని వర్గాల ప్రజలు
- కట్టడాల వద్ద సందడి



బతుకమ్మ ప్రతిమ వద్ద సెల్ఫీదిగుతున్న మహిళలు(ఫైల్)

సిద్దిపేటజోన్: సిద్దిపేట పట్టణం క్రమేపీ సెల్ఫీ స్పాట్‌గా మారుతోంది. గతంలో సెల్ఫీలు కేవలం ఇతర ప్రాంతాల్లో దిగడానికి ఇష్టపడే పట్టణ జనం ఇటీవల నిర్మించిన కళాత్మక కట్టడాల వద్ద సెల్ఫీలకోసం ఎగబడుతున్నారు.

రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ముందుచూపుతో పలు చోట్ల నిర్మించిన కళాత్మక నిర్మాణాలు సిద్దిపేటను సెల్ఫీ కేంద్రంగా మార్చేందుకు దోహదపడుతున్నాయి. లక్షలు వెచ్చించి నిర్మించిన కట్టడాలన్నీ పట్టణానికి నేడు రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయి. ప్రతి వీకెండ్ రోజుల్లో, సెలవు దినాల్లో, పండుగ రోజుల్లో జనం వాటి వద్ద సెల్ఫీలు దిగుతున్నారు. మొదటగా మార్కెట్‌యార్డు వద్ద రైతు కుటుంబంను ఎంతో కళాత్మకంగా నిర్మించారు. రైతు, అతని భార్య, కూతురు, ఎండ్ల బండి, రెండు ఆవుల సమూహం వ్యవసాయ రైతు కుటుంబాన్ని గుర్తుకు తెచ్చేలా అందంగా నిర్మించారు. దీంతో ప్రజలు పెద్దఎత్తున వాటి వద్ద సెల్ఫీలు దిగారు. ఇదే సమయంలో కొమటిచెరువు పైన బతుకమ్మతో తల్లీబిడ్డల నిర్మాణం, లవ్‌సిద్దిపేట లాంటి అపురుపమైనా నిర్మాణాలు సందర్శకులకు సెల్ఫీ కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో వాటి వద్ద సెల్ఫీలు దిగుతున్నారు. ఇదే సమయంలో కోర్టు వద్ద ఏర్పాటు చేసిన క్లాక్‌టవర్‌కు సెల్ఫీల తాకిడి పెరిగింది. ఏది ఏమైనా సిద్దిపేటలో నిర్మించిన కట్టడాలన్ని సెల్ఫీ స్పాట్‌గా మారుతున్నాయి.



క్లాక్‌టవర్ వద్ద సెల్ఫీ



లవ్ సిద్దిపేట వద్ద ..



జింక ప్రతిమ వద్ద ...

దళితులను మోసం చేస్తున్న కేసీఆర్

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ



సాయికి నియామకపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేటటౌన్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకొని టీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెస్తే మొట్టమొదటి ముఖ్యమంత్రిగా దళిత వ్యక్తినే నియమిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటగా మోసం చేసింది దళితులనేనని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్‌వర్మ అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో డీసీసీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా పంగ సాయిని నియమించి నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌వర్మ మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో ఇసుక మాఫియాలో దళితులను బలిపశువులను చేసి వారిని పోలీసుల చేత లాఠీఛార్జీ చేయించిన ఘనత టీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పదవులు పొందడం ముఖ్యం కాదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో తెలియజెప్పాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంప మహేందర్‌రావు, పీసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు వహీద్‌ఖాన్, డీసీసీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కలీమోద్దీన్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనాన్ని మరో చోట నిర్మించాలి

నంగునూరు(సిద్దిపేట): గతంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని కూల్చీవేయకుండా కొత్త భవనాన్ని మరోచోట నిర్మించాలని అంక్షాపూర్ గ్రామస్తులు కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ నీటిపారుదల శాఖమంత్రి హరీశ్‌రావు గ్రామానికి నూతన పంచాయతీ భవనం మంజూరు చేశాడన్నారు. కొత్త భవనంకోసం పటిష్టంగా ఉన్న పాత భవనాన్ని కూల్చివేయడాన్ని తాము అడ్డుకున్నామన్నారు. పాక్షికంగా కూల్చివేసిన పంచాయతీ భవనానికి మరమ్మతులు చేసి మరో చోట నూతన భవనం నిర్మించాలని గ్రామస్తులు ఎల్లయ్యా, రాజయ్యా, రాంరెడ్డి, కిష్టయ్యా, తదితరులు కోరారు.

రాష్ట్రంలో అవినీతి పాలన

నంగునూరు(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం అధికారుల సహకారంతో అవినీతి పాలన సాగిస్తోందని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. శనివారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ కొందరు అధికారులు టీఆర్ఎస్ నాయకుల చెప్పుచేతల్లో పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు టీఆర్ఎస్ కార్యకర్తలకే ఇప్పిస్తూ ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి శ్రీనివాస్, మద్దెబోయిన నరేందర్, చెలికాని యాదగిరి, గౌరబోయిన సంపత్, కుమార్, కిషన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సిద్దిపేటకమాన్: సిద్దిపేట ఇందిరానగర్ జెడ్పీహెచ్‌లో విద్యార్థులకు శనివారం రాష్ట్రీయ బాలస్వాస్తిక్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 18 సంవత్సరాలోపు వయస్సు ఉన్న విద్యార్థులకు పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి, ఇతర వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే ఇంచార్జి ఎం పాండురంగాచారి, డాక్టర్ ఎస్‌కే నీలోఫర్, ఫార్మాసిస్ట్ సందీప్, ఏఎన్‌ఎం నాగలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల ఆకస్మిక తనిఖీ

సిద్దిపేటటౌన్: సిద్దిపేట పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్‌వో మాట్లాడుతూ సంక్రాంతి పండగ నేపథ్యంలో ఈ నెల 13 వరకే సైట్ ఆన్‌లో ఉంటుంది కావున సరుకులన్ని ఆదివారంనుంచే వినియోగదారులకుసరఫరాచేయాలని సూచించారు.

నూతన నియామకం

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎస్టీయూ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు జైన సత్యం ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా భూమయ్య, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రవీందర్‌రెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మన సిద్దిపేట

సాక్షి సిద్దిపేట
ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



సిద్దిపేటలో..

హలో
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

ఎంసీఏ
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

2 కంట్రీస్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఎంసీఏ
సీతారామాంజనేయ

సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన



చేర్యాల(సిద్దిపేట): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల్యాగల యాదగిరి, కళాకారుల టీంలీడర్ జాగోరే రవి, కళాకారులు పిన్నింటి రత్నం, కె.రవిందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నంగునూరు(సిద్దిపేట): వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇవ్వడమే కాకుండా సాగు నీరందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జెడ్పీవైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. శనివారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్యేయంగా పని చేస్తోందన్నారు. ఇది జీర్ణించుకోలేక కొన్ని పార్టీలు తమ చలువతోనే కరంటు వస్తోందని గొప్పలు చెప్పుకోవడం విడ్డురంగా ఉందన్నారు. ఆయన వెంట ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింలుగౌడ్, రైతు సంఘం మండలాధ్యక్షు బద్దిపడగ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నారని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. ఆయన వెంట మండల టీఆర్ఎస్ అధ్యక్షులు ములకల కనకరాజు తదితరులు ఉన్నారు.

కలెక్టర్ ఆకస్మిక పర్యటన

సిద్దిపేటటౌన్: సిద్దిపేట పట్టణ పరిధిలోని 27వ వార్డు కాళ్లకుంట కాలనీలో సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి శనివారం ఆకస్మికంగా పర్యటించి కాలనీలోని గల్లీ గల్లీ కలియతిరిగారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి పథకాలు కాళ్లకుంట కాలనీలోని ప్రజలకు క్షేత్రస్థాయిలో అందరికీ చేరేలా సమగ్ర సర్వే చేపట్టాలని డీపీవో సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలను ఆదేశించారు. పాత లేఅవుట్ మ్యాపుల విషయమై సిద్దిపేట తహసీల్దార్ పరమేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ఇది వరకే నిర్మించిన, కొనుగోలు చేసిన ఇళ్లకు అనుమతి పొందేలా సిద్దిపేట మున్సిపాలిటీని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాలనీ ప్రజలతో కాసేపు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్, ఇరిగేషన్ ఈఈ రవిందర్‌రెడ్డి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఏపీవో నర్సింగ్‌రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



కాలనీ మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్

మున్నూరుకాపు సమావేశం విజయవంతం చేయాలి

కొమురవెల్లి(సిద్దిపేట): శనివారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తాడెం రంజిత ఆధ్వర్యంలో జిల్లా నాయకులు తాడెం కృష్ణామూర్తి అధ్యక్షతన మున్నూరుకాపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల7న (నేడు) కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం నిర్మాణంకోసం నిర్మాణ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయకులు మల్లయ్య, ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి కేజీబీవీలో వైద్యశిబిరం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండల కేంద్రంలోని కేజీబీవిలో శనివారం ఆయుష్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుజాత మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నసీమున్నిసా, రాజమణి, కవిత, అజారుద్దీన్, రామచంద్రం, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

దళితులకు సర్కార్ పెద్దపీట

సిద్దిపేటజోన్: రాష్ట్ర ప్రభుత్వం దళిత వర్గాలకు పెద్దపీట వేస్తుందని జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య పేర్కొన్నారు. శనివారం మంత్రి నివాసంలో కౌన్సిలర్‌లు గ్యాదరి రవి, సాకి బాల్‌లక్ష్మిఅనంద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిద్దిపేట ప్రాంతానికి చెందిన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమన్నారు.ఈ సమావేశంలో దళిత నాయకులు భీమసేన, మేరుగు మహేశ్, రాగుల చంద్రం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

సిద్దిపేటరూరల్: నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్‌కు చైర్మన్‌గా ఎన్నికైన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను కలిసిన ఎంపీపీ పలు ప్రజాప్రతినిధులు కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్ర యాదయ్య, తడ్యపల్లి గ్రామ సర్పంచ్ బాల్‌నర్సయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్యార యాదగిరి, పెద్ది భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం

సిద్దిపేట ఎడ్యుకేషన్: తెలంగాణ ప్రభుత్వం ఉర్దూ భాషకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియోద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో పదవరతగతి విద్యార్థులకు సాలారే మిల్లర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ బాసిర్ సాది, కార్యదర్శి మునీరోద్దిన్, కోశాధికారి నవీద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సహకారంతోనే ఉత్తమ ఫలితాలు

నంగునూరు(సిద్దిపేట): శనివారం నంగునూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ దేశిరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణతశాతం పెరగాలంటే తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. హెచ్ఎం నాగభూషణం, ఎస్సెమ్సీ చైర్మన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయ ఫేస్4లో 3.67కోట్లు మంజూరు

బెజ్జంకి(సిద్దిపేట): మిషన్ కాకతీయ 4వ విడుతలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రతిపాదనల మేరకు రాష్ట్ర భారీనీటి పారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు మండలంలోని పలు చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణానికి మూడు కోట్ల అరువై ఏడు లక్షల అరువై ఎనమిదివేల రూపాయలు మంజూరైనట్లు బెజ్జంకి జెడ్పీటీసీ శరత్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధుల మంజూరుకి సహకరించిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే బాలకిషన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానంతో ప్రాణాలు రక్షించవచ్చు

సిద్దిపేట ఎడ్యుకేషన్: రక్తానికి ప్రత్యామ్నాయం లేదని రక్తదానంతో ప్రాణాలను నిలపొచ్చని, రక్తం ఇచ్చిన వారిలో రోగనిరోధకశక్తి పెరుగుతుందని మెడికల్ ఆఫీసర్ రామ్మోహన్ అన్నారు. శనివారం సిద్దిపేట భారత్‌నగర్‌లోని అంబిటస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురి నుంచి 35 యూనిట్లరక్తాన్ని సేకరించి జిల్లా ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌కు పంపించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతి పాల్గొన్నారు.

Zone Guide

అయుత ధర్మదీక్షను విజయవంతం చేయండి

బెజ్జంకి(సిద్దిపేట): సీపీఎస్‌ను రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో ఆదివారం నిర్వహించే అయుత దీక్షకు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆసంఘం మండల అధ్యక్షుడు బాల్‌రాజు పిలుపునిచ్చారు. బెజ్జంకిలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో జరిగే సమావేశానికి ఉపాధ్యాయులు పెత్తఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2018 జూలైకి అమల్లోకి వచ్చేలా పీఆర్‌సీని ప్రటించాలని కోరారు. బదిలీలు, పదోన్నతులు పాతజిల్లాల ప్రకారంచేపట్టాలన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన అయుత ధర్మదీక్ష పోస్టర్‌లను శనివారం చిన్నకోడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రభాకర్, ప్రవీణ్‌లు మాట్లాడుతూ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు రేవతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాలు తలపెట్టిన అయుత ధర్మ దీక్షను జయప్రదం చేయాలని హెచ్ఎం నాగభూషణం పిలుపునిచ్చారు. టీఎస్‌సీపీఎస్ఈసీ ఆధ్వర్యంలో చేపట్టన ధర్మదీక్ష కరపత్రాన్ని శనివారం నంగునూరులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముకుందం, నాగరాజు, శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణయ్య, చంద్రశేఖరశర్మ, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

తుంపర సేద్యం లాభదాయకం

చిన్నకోడూరు(సిద్దిపేట): తుంపర సేద్యం ద్వారా పంటలు సాగు చేస్తే తక్కువ నీటితో ఎక్కువ పంటలు సాగు చేయవచ్చని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డిలు సూచించారు. శనివారం మండల పరిధిలోని గోనేపల్లిలో రైతులకు సబ్సిడీపై అందించే స్ప్రింక్లర్ సెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మూర్తి బాల్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



డా॥ రామ్మోహన్
అంశం: రక్తనిల్వలు
బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి, జిల్లా ఆస్పత్రి



సిద్దిపేటకమాన్:

సాక్షి: బ్లడ్‌బ్యాంకుకు రక్తం యూనిట్లను ఏలా సేకరిస్తున్నారు?

డాక్టర్: జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసి అవసరమైన రక్త యూనిట్లను సేకరిస్తున్నాము.

సాక్షి: ప్రతి నెల ఏన్ని యూనిట్ల రక్తాన్ని సేకరిస్తున్నారు?

డాక్టర్: వివిధ రకాల కార్యక్రమాల ద్వారా క్యాంపులను ఏర్పాటు చేసి ప్రతినెల 200 యూనిట్ల వరకు రక్తాన్ని సేకరిస్తున్నాము.

సాక్షి: సేకరించిన రక్తాన్ని ఏం చేస్తారు, ఏలా భద్రపరుస్తారు?

డాక్టర్: సేకరించిన రక్తాన్ని సిద్దిపేట కేంద్రంలో మొదటగా గ్రూపింగ్ చేసి గ్రూపులవారిగా విడదీస్తారు. తర్వాత రక్తనిధి కేంద్రంలో భద్రపరిచి అవసరాన్ని బట్టి రోగులకు ఇస్తాము.

సాక్షి: ఈ కేంద్రంలో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారు?

డాక్టర్: ఈ రక్తనిధి కేంద్రంలో ఒక టెక్నికల్ సూపర్‌వైజర్, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, నలుగురు ల్యాబ్ టెక్నీషియన్లు, ఒక అటెండర్‌తో కలిపి మొత్తం 8 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

సాక్షి: ప్రజలకు మీరిచ్చే సలహాలు, సూచనలు?

డాక్టర్: అత్యవసర సమయంలో రక్తం అవసరమున్న వారు జిల్లా ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రాన్ని సంప్రదించవచ్చు.



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డి పీహెచ్‌సీ కేంద్రం ఎదుట ఉన్న ఆవరణ పూర్తిగా చెత్తాచెదారం మట్టితో నిండిపోయింది. దీంతో అపరిశుభ్రత తాండవిస్తోంది. ప్రతిరోజూ పీహెచ్‌సీకి వచ్చే రోగులకు ఇబ్బందికరంగా మారుతోంది. అధికారులు స్పందించి పీహెచ్‌సీ ఎదుట ఉన్న అపరిశుభ్రతను తొలగించేలా చర్యలు చేపట్టాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

పల్లెల్లో సంక్రాంతి సందడి

SUNDAY Special

- ఇంటింటికీ తిరుగుతున్న బుడగ జంగాలు
- ఆకట్టుకునే డూడూ బసవన్నల ఆటలు
- బండమల్లన్నపై ఆనవాయితీగా వస్తున్న జాతర
- వనభోజనాలు, ఎడ్లబడ్ల ఊరేగింపుతో మల్లన్నకు మొక్కులు



మల్లన్న బండపై నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు



పల్లెల్లో గంగిరెద్దుల సందడి



బుడగ జంగాల భిక్షాటన

మిరుదొడ్డి(దుబ్బాక): పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలైంది. ఉదయం మంచు కురిసే వేళ వెన్నులో చలి పుడుతున్నా లెక్క చేయకుండా డూడూ బసవన్నలు సందడి చేస్తున్నారు. భిక్షాటనలో బుడిగ జంగాలు పాటలు పాడుతూ ఇటింటింకీ తిరుగుతున్నారు. నాభియాల్లా అంటూ నెమలి ఈకలతో దీవెనలు ఇస్తూ ఫకీరన్నలు పల్లెలను పలకరిస్తున్నారు. పసిడి పంటల రాసులతో కళకళలాడుతున్న ఇళ్ల ముందు గంగిరెద్దులు అడుగులు వేస్తున్నాయి. చిన్నారులు, మహిళలు, యువతులు పోటీలు పడుతూ ఇళ్ల ముంగిట్లో ముగ్గులు వేస్తూ దర్శనమిస్తున్నారు.

బండమల్లన్న పరిసరాలు శోభాయమానం..

సందడిగా మారిన బండ మల్లన్న పరిసరాల గ్రామాలు సంక్రాంతి పండగ అంటే చాలు మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల ప్రజలు పులకించి పోతారు. వీరారెడ్డిపల్లి, జంగపల్లి ఇరు గ్రామాల శివారులో సహజ సిద్ధంగా వెలసిన బండపై భక్తుల కోరికలను తీర్చే మల్లికార్జున స్వామి కొలువై ఉన్నాడు ప్రతి సంక్రాంతికి జాతర జరగడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఏడాది కూడా భక్తులు కోరిన కోరికలను మల్లన్న తీర్చుతుండటంతో బండమల్లన్నగా ప్రసిద్ధి గాంచింది.

వనభోజనాలు, బండ్ల ఊరేగింపు మొక్కులు..

మల్లన్నను ప్రసన్నం చేసుకోవడానికి భక్తులు జాతరకు ముందు 15 రోజుల ముందు నుంచే బండపై భక్తులు వనభోజనాలు చేయడం ఆచారంగా వస్తుంది. పిల్లాపాపలతో మల్లన్న బండపై స్వామి వారికి ఇష్టమైన జేజ బువ్వ, (పసుపుతో వండిన అన్నం)పచ్చ కూరలు, (ఆకు కూరలతో పాటు చిక్కుడు, పచ్చి మిరపకాయలు, పచ్చి చింత కాయలు, వంకాయలతో కూడిన కూరలు) పెరుగుతో వండిన వంటలు చేసి బోనాలు తయారు చేస్తారు. స్వామి వారికి ఇష్టమైన నైవేద్యం సమర్పిస్తారు. అక్కడే ఇంటిల్లిపాది మొత్తం కలిసి వన భోజనాలు చేస్తారు. మళ్లీ సంక్రాంతి పర్వదినాన మల్లన్న బండపై జరిగే జాతరకు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. జాతర రోజున వీరారెడ్డిపల్లి, జంగపల్లి, అల్మాజీపూర్, చెప్యాల గ్రామాలతో పాటు దౌల్తాబాద్ మండలం దొమ్మాట, గాజులపల్లి గ్రామాల భక్తులు బండ మల్లన్న గుడి చుట్టూ బండ్ల బోనాల ప్రదర్శన నిర్వహిస్తారు.

సంక్రాంతి పండుగ ఆ రెండు గ్రామాలకు ప్రత్యేకం

సంక్రాంతి పర్వదినానికి సరిగ్గా 15 రోజుల ముందే మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి గ్రామాలు ప్రత్యేకంగా నిలుస్తాయి. ఇరు గ్రామాల శివారులో వెలసిన బండ మల్లన్నను నిత్యం కొలవడానికి ఇరు గ్రామాల భక్తులు పోటీలు పడుతుంటారు. సంక్రాంతి పండుగ రోజున బండమల్లన్న జాతర జరిగిన మరుసటి రోజున ఇరు గ్రామాల్లో జాతర జరగడం ఆనవాయితీగా వస్తుంది.

ఊళ్లో జాతర చేస్తాం..



నూతన సంవత్సరం ప్రారంభం నుంచి మా ఊళ్లో సంక్రాంతి సందడి ఉంటుంది. ప్రతి ఒక్క రూ సుఖసంతోషాలతో ఉంటారు. మా గ్రామ శివారులో సహజ సిద్ధంగా వెలసిన బండమల్లన్న జాతర కోసం గ్రామం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తాం. బండమల్లన్నపై బోనాల జాతర నిర్వహిస్తాం. జాతర అనంతరం మరుసటి రోజున మా గ్రామంలో జాతర చేస్తం. –కొమ్మాట బాలకృష్ణ, వీరారెడ్డిపల్లి సర్పంచ్

బండ్ల బోనాలతో ప్రత్యేక ఆకర్శణ..



15 రోజుల ముందే మా ఊళ్లో సంక్రాతి సందడి మొదలవుతుంది. ప్రతి ఇంటా ఆడపడుచులు వాకిట్లో ముగ్గులు వేస్తుంటారు. గ్రామ శివారులో ఉన్న బండ మల్లన్నను దర్శించుకోవడానికి అక్కడే వన భోజనాలు చేస్తాం. సంక్రాంతి పర్వదినం రోజున సాగే బండ్ల బోనాల జాతర ప్రత్యేక ఆకర్శణగా నిలుస్తాయి. బండ మల్లన్న జాతర అనంతరం మా ఊళ్లో కూడా జాతర జరగడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఒక్కరం సంతోషంగా ఉంటాం.

– బక్కన్నగారి లక్ష్మి, జంగపల్లి సర్పంచ్

న్యూస్ బాక్స్

ఫిజియోథెరపీ పరీక్షలు



మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని స్త్రీ నిధి భవనంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో అధికారులు శనివారం ఫిజియోథెరపీ పరీక్షలను నిర్వహించారు. మానసిక వికలాంగులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంరద్భంగా డీపీఎం మధుసూదన్, రాజు మాట్లాడుతూ ప్రతినెల 6, 27న మానసిక వికలాంగులకు ఫిజియోథెరపీ వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కృష్ణారెడ్డి, పునరావాస కేంద్రం సీసీ మణెమ్మ, నిర్వాహకురాలు యశోద పాల్గొన్నారు.

ఈ పాస్ ద్వారా ఎరువుల విక్రయాలు

రాయపోలు(దుబ్బాక): దౌల్తాబాద్‌లో ఈ పాస్ విధానంతో ఎరువుల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తూ రైతులను వ్యాపారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నెల 1 నుంచి పూర్తిగా ఆధార్ కార్డు ఆధారంగానే ఎరువులను విక్రయించాలన్న నిబంధనను కఠినతరం చేసింది. ఈ నేపథ్యంలో దౌల్తాబాద్ మండలంలోని 13 ఎరువుల దుకాణాలలో ఈ పాస్ యంత్రాల ద్వారాను ఎరువులను విక్రయిస్తున్నట్లు స్థానిక వ్యవసాయాధికారి గోవిందరాజులు తెలిపారు. శనివారం అన్ని దుకాణాలను సందర్శించారు.

టీపీటీఎఫ్ మండల అధ్యక్షుల ఎంపిక

తొగుట(దుబ్బాక): టీపీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తుల రాములు(యూపీఎస్ పెద్ద మాసాన్‌పల్లి), ప్రధాన కార్యదర్శిగా పన్యాల రవీందర్‌రెడ్డి (పీఎస్ బంజేరుపల్లి), ఉపాధ్యక్షుడిగా భైరారెడ్డి (ఘణపురం), బ్రంహ్మాచారి (బండారుపల్లి), విద్య (తుక్కాపూర్), కృష్ణమోహన్ (ఎల్లారెడ్డిపేట), సుధాకర్‌రెడ్డి (తొగుట), శ్రీనివాస్ (పెద్దమాసాన్‌పల్లి), కార్యదర్శులుగా ఎండీ.సలీం, రాజు, హన్మంతు, విజయలక్ష్మి, రాంమోహన్, జిల్లా కౌన్సిలర్లుగా రవీంద్రచారి, పరమేశ్వర్‌రెడ్డి, పృథ్వీధర్‌రావు, జీఓ కమిటీ సభ్యులుగా భగవాన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు పన్యాల జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు పరిహారం



సూరంపల్లిలో మాట్లాడుతున్న ఆర్డీఓ ముత్యంరెడ్డి


రాయపోలు(దుబ్బాక): మల్లన్నసాగర్ ప్రాజెక్టు కాల్వలకు భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం మెరుగైన పరిహారం అందిస్తుందని సిద్దిపేట ఆర్డీఓ ముత్యంరెడ్డి అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట, సూరంపల్లి గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ముత్యంరెడ్డి రైతుల నుంచి విన్నపాలు స్వీకరించారు. కాల్వలలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.6.5లక్షల పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ భూములలో బోరుబావుల ద్వారా పంటలు సాగుచేస్తుంటే రూ.6.5లక్షల చొప్పున, కేవలం వర్షాధారంగా సాగవుతున్న భూములకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందిస్తామన్నారు. కాగా ప్రభుత్వ భూమి సాగుచేస్తూ పట్టాలేని రైతులకు, పట్టా ఉండి సాగు చేయలేని రైతులకు ఎకరాకు రూ.3లక్షల చొప్పున పరిహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కాల్వలలో పశువుల కొట్టాలు, బోరుబావులు, చెట్లు, పైపులైన్లు ఇంకా ఏమైనా విలువైనవి కోల్పోతే పరిహారం చెల్లిస్తామన్నారు. కాగా రైతులు తమకు ఎకరాకు రూ.12లక్షలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, ఈఓపీఆర్డీ మచ్చేందర్, సర్పంచ్ మోహన్‌రావు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మురుగు కాల్వపై స్లాబు నిర్మించండి



మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని పాత ఆంధ్రా బ్యాంకు ఎదుట ఉన్న మురుగు కాల్వపై ఉన్న స్లాబు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ప్రమాదకరంగా ఉంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. రాత్రిపూట పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మురుగు కాల్వపై స్లాబు వెంటనే నిర్మించాలి. – రాజు, మిరుదొడ్డి



మన దుబ్బాక
సాక్షి సిద్దిపేట
ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



దుబ్బాక:హలో
(శ్రీనివాస)-11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) -
11.00,2.00,6.009.00
గజ్వేల్:హలో
(యాదగిరి)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం



మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని కొండాపూర్‌లో శీతాకాల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. గ్రామంలో ఎస్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల నుంచి 40 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. శిబిరాన్ని ఈ నెల 12 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లిమెల బాలమణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, చంద్రయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి



మిరుదొడ్డి(దుబ్బాక):కులవృత్తినే జీవనాధారం చేసుకుని జీవనం సాగిస్తున్న నాయీ బ్రాహ్మణులకు కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంఘం దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి రాసమల్లు సాయిలు తెలిపారు. నాయీ బ్రాహ్మణుల సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రామలింగారెడ్డి కృషితో దౌల్తాబాద్ మండలం గోవిందాపురం, మిరుదొడ్డి మండలం జంగపల్లి, దుబ్బాక మండలం పోతారెడ్డిపేట గ్రామాలకు నాయీ బ్రాహ్మ ణ కమ్యూనిటీ భవనాలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో దౌల్తాబాద్, మిరుదొడ్డి, రాయపోల్ మండలాల నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సంతోశ్, గణేశ్, నర్సింహులు పయ్యావుల సురేశ్, వెంకటేష్, శ్రీనివాస్, ఉపేందర్. లింగం, మహేశ్, శంకరయ్య, రాజు, శ్రీకాంత్, కనకయ్య, స్వామి, నర్సయ్య, రాములు పాల్గొన్నారు.

'కు.ని' శిబిరం



దుబ్బాక టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం 73 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. బటన్‌హోల్ ల్యాప్రోస్కోపింగ్ పద్ధతిలో ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్ల కోసం మహిళలు, వారి కుటుంబీకులు తరలిరావడంతో ఆస్పత్రి ఆవరణ అంతా జనంతో నిండిపోయింది. సూపరింటెండెంట్ జ్యోతి ఆధ్వర్యంలో సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. సర్జన్ డాక్టర్ జోయల్ సునీల్‌కుమార్ ఆపరేషన్లు చేశారు.

చెరువుల పునరుద్ధరణతో జీవనోపాధి

- చెరువుల పునరుద్ధరణకు భారీగా నిధులు
- నాలుగో విడత మిషన్ కాకతీయకు రూ. 6.57 కోట్లు
- ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి



దుబ్బాక: చెరువులు, కుంటల పునరుద్ధరణతోనే సబ్బండ వర్గాలకు జీవనోపాధి లభిస్తుందని రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక విలేకరులతో ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నియోజకవర్గంలోని 39 చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణకు నాలుగో విడత మిషన్ కాకతీయ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 6 కోట్ల 57 లక్షల 70 వేల నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం మంజూ రు చేసిన చెరువులు, కుంటలకు త్వరలోనే టెండ ర్ల ప్రక్రియ పూర్తవ్వగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. చెరువులు, కుం టలు, చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

మంజూరైన నిధులు ఆయా గ్రామాల వారీగా..

చేగుంట మండలం వడియారం పర్వతాల కుంటకు రూ. 9.30 లక్షలు, కాకుల కుంట రూ. 10.53 లక్షలు, నర్సంపల్లిలోని చెర్రమాని కుంటకు రూ. 11.02 లక్షలు, తొగుట మండలం ఏటిగడ్డకిష్టాపూర్ కూడవెల్లి వాగు వద్ద రూ. 101.45 లక్షలు, జప్తిలింగారెడ్డిపల్లి చిన్నారెడ్డి కుంటకు రూ. 14.84 లక్షలు, చందాపూర్ బంజేరు కుంటకు రూ. 11.35 లక్షలు, పెద్దమాసానిపల్లి ఎర్రకుంటకు రూ. 9.81 లక్షలు, మొండి కుంటకు రూ. 14.56 లక్షలు, గుడికందుల శేశికుంటకు రూ. 12.62 లక్షలు, వరదరాజుపల్లి కమలోని కుంటకు రూ. 30.65 లక్షలు, దౌల్తాబాద్ మండలం ముబారాస్‌పూర్ మైసాని కుంటకు 11.95 లక్షలు, గాజులపల్లి వావిళ్లకుంటకు రూ. 17.60 లక్షలు, సూరంపల్లి కుమ్మరికుంటకు రూ. 6.75 లక్షలు, తాళ్లకుంటకు రూ. 9.90 లక్షలు, దొమ్మాట కుమ్మరికుంటకు రూ. 7.22 లక్షలు, రాయపోల్ మండలం మంతూరు సదర్‌గాని కుంటకు రూ. 12.25 లక్షలు, అనాజీపూర్ మాసానికుంటకు రూ. 11.10 లక్షలు, పటేల్ కుంటకు రూ. 7.61 లక్షలు, తిమ్మక్కపల్లి హసన్ చెరువుకు రూ. 59.20 లక్షలు, మిరుదొడ్డి మండలం అల్వాల చెక్ డ్యామ్‌కు రూ. 6.75 లక్షలు, కర్నాల కుంటకు రూ. 9.70 లక్షలు, తెట్టె కుంటకు రూ. 14.35 లక్షలు, చెక్ డ్యామ్‌కు రూ. 6.80 లక్షలు, కాసులాబాద్ గోరిగోని కుంటకు రూ. 10.25 లక్షలు, రుద్రారం మండెపల్లోని కుంటకు రూ. 13.40 లక్షలు, అందె అమ్మ కుంటకు రూ. 7.47 లక్షలు, వీరారెడ్డిపల్లి కొత్త కుంటకు రూ. 10.26 లక్షలు, మోతె కర్నాల కుంటకు రూ. 11.60 లక్షలు, చెప్యాల దూసబందంకు రూ. 9.55 లక్షలు, సూరసాని కుంటకు రూ. 16.70 లక్షలు, బేగంపేట బోయోనికుంటకు రూ. 11.10 లక్షలు, భూంపల్లి భూమ కుంటకు రూ. 7.50 లక్షలు, రాజగౌని కుంటకు రూ. 12.50 లక్షలు, మల్లుపల్లి చౌదర్ చెరువుకు రూ. 101.70 లక్షలు, గుండ్ల కుంటకు రూ. 18.99 లక్షలు, మిరుదొడ్డి సాన వెంకటయ్య బావి వద్ద చెక్ డ్యామ్‌కు రూ. 10.45 లక్షలు, దుబ్బాక మండలం అప్పనపల్లి చాకలవాని కుంటకు రూ. 4.91 లక్షలు, పెద్దగుండవెళ్లి పుల్లయ్యగారి కుంటకు రూ. 7.50 లక్షలు, బల్వంతాపూర్ దుర్గమ్మ కుంటకు రూ. 6.25 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే వెల్లడించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని కాసులాబాద్‌లో ఎస్టీయూ టీఎస్ 2018 నూతన సంవత్సరం క్యాలెండర్లను ఎంఈఓ ప్రభుదాస్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు ఆర్. భూపాల్, మండల ప్రధాన కార్యదర్శి విఠల్, డివిజన్ కన్వీనర్ ఉండ్రాళ్ల రాజేశం, వెంకట్రామ్‌రెడ్డి, అంజికుమార్, పోలీస్ యాదగిరి. వినయ్ కుమార్, బాల్‌నర్సయ్య,బాలకుమార్ ఉన్నారు.

టీటీఎఫ్ ఆధ్వర్యంలో..

మండల పరిధిలోని మోతె ప్రాథమిక పాఠశాలలో శనివారం టీటీఎఫ్ ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సరం క్యాలెండర్లను ఎంఈఓ జోగు ప్రభుదాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీటీఎఫ్ మండల అధ్యక్షుడు వై. రాములు, జనరల్ సెక్రెటరీ మార్కండేయ, కౌన్సిలర్లు సుదర్శన్, రజిత, గంగాధర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పనితీరు భేష్

దుబ్బాక టౌన్: పట్టణంలోని 7వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని జెడ్పీటీసీ ఏల్పుల గౌతమీ అన్నారు. అంగన్‌వాడీలో చేసిన వంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీకి నూతన భవనం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీచర్ సుమిత్ర, టీఆర్ఎస్ నాయకులు స్వామి, పరశురాంలు ఉన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి ఉత్సవాలు

మిరుదొడ్డి(దుబ్బాక): స్వేరోస్ ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మోడల్ స్కూల్‌లో సావిత్రిభాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా సభ్యులు కరికె సత్యనారాయణ, జనార్దన్, చుక్క నాగరాజు, కాస ప్రకాశ్, కిషన్, తెలంగాణ మోడల్ స్కూల్/కళాశాల ప్రిన్సిపాల్ భారతీదేవి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల ఉన్నారు.

Zone Guide

నేడు టీఆర్ఎస్వీ మండల కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి(దుబ్బాక): టీఆర్ఎస్వీ మండల కమిటీని ఆదివారం మిరుదొడ్డిలో ఎన్నిక చేయనున్నట్లు టీఆర్ఎస్వీ దుబ్బాక నియోజకవర్గం ప్రతినిధి పాపని సురేశ్‌గౌడ్, పార్టీ మండల యువత అధ్యక్షుడు బలిజ రమేశ్ అన్నారు. శనివారం మిరుదొడ్డిలో వారు మాట్లాడుతూ మండల కమిటీ ఎన్నికకు ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తనయుడు సోలిపేట సతీశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక ప్రభుత్వ అతిథి భవనంలో నిర్వహించే మండల కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నేడు ప్రత్యేక పూజలు

దుబ్బాకరూరల్: మండలంలోని శ్రీరేకులకుంట మల్లీకార్జున స్వామి దేవాలయంలో ప్రతి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దేవాలయానికి మండలంలోని భక్తులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు చేస్తారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఏర్పాటు



రాయపోలు (దుబ్బాక): ఎస్టీయూ రాయపోలు మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఏర్పాటు చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగారావు సమక్షంలో వడ్డేపల్లిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా మెట్టయ్య, కార్యదర్శిగా కిషన్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు భూపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు లింగాశ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాలెండరు ఆవిష్కరించారు. సంఘం సభ్యత్వాలు సేకరించారు.

ఇంటర్వ్యూ





నంట బాపురెడ్డి
అంశం : వ్యవసాయం
ఏంఎస్సీ చైర్మన్

మిరుదొడ్డి(దుబ్బాక):

సాక్షి:మండల పరిధిలో ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారు?

జవాబు:ఎమ్మెల్యే రామలింగారెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలకు గాను 11 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం.

సాక్షి:ఎంతమంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశారు?

జవాబు:మండల వ్యాప్తంగా 1470 మంది నుంచి వరిధాన్యాన్ని కొనుగోలు చేపట్టాం.

సాక్షి:ఎంత మొత్తంలో ధాన్యాన్ని కొనుగోలు చేశారు?

జవాబు:ఆయా కొనుగోలు కేంద్రాల నుంచి మొత్తం 53,935.40 క్వింటాళ్ల ధాన్యానికి గాను 134836 బస్తాల ధాన్యా న్ని కొనుగోలు చేశాం.

సాక్షి:రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి మొత్తం ఎంత బిల్లులు చెల్లించారు?

జవాబు:కొనుగోలు చేసిన ధాన్యానికి రూ. 8.5కోట్లు రైతుల ఖాతాలో జమచేయడం జరిగిం ది. ఎమ్మెల్యే పర్యవేక్షణలో కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ కూడా అవకతవకలు లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రతి రైతు నుంచి కొనుగోలు చేశాం.

సాక్షి:రైతుల సంక్షేమం కోసం ఏ చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు:రెతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. రైతు రుణ మాఫీతో పాటు వ్యవసాయ రంగానికి నిరంతరం 24 గంటల కరెంటు సరఫరా అమలు జరుగుతోంది.





వర్గల్(గజ్వేల్): మర్కూక్ మండలంలోని పాతూరు సమీపంలో గల పరిశ్రమ కాలుష్యం వెదజల్లుతోంది. విచ్చలవిడిగా విడుదలవుతున్న పొగతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పల్లె ప్రజల ఆరోగ్యానికి భద్రత కరువవుతోంది. అధికారులు వెంటనే స్పందించి పరిశ్రమ కాలుష్యానికి అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

యోగాతో మానసికోల్లాసం

SUNDAY Special

- 'పతంజలి' ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- ఆరోగ్యం, మనోవికాసానికి దోహదం
- విస్తృత ప్రచారం కల్పిస్తున్న సభ్యులు
- రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ



యోగాసనాలు వేస్తున్న ప్రజలు



యోగాపై ప్రచారం నిర్వహిస్తున్న శిక్షకులు, సభ్యులు

గజ్వేల్‌రూరల్: ప్రతి నిత్యం ఎన్నో సమస్యలు మనిషిని వెంటాడుతూనే ఉంటాయి. వాటి నుంచి విముక్తి పొందేందుకు తాపత్రయపడుతూనే ఉంటారు. ఈ క్రమంలో అనుకోని రుగ్మతలు ఎదురై సతమతమవుతూ ప్రాణ, ఆర్థికనష్టాలపావుతున్నాడు. దైనందిన జీవితంలో కొంత సమయమైనా ప్రశాంత వాతావరణంలో 'యోగ' చేస్తే ఎలాంటి సమస్యలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కోవచ్చంటున్నారు పతంజలి యోగా సమితి శిక్షకులు.

యోగి రాందేవ్‌బాబా, ఆయుర్వేద ఆచార్య బాలకృష్ణ మరియు స్వర్గీయ స్వదేశీ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత రాజీవ్ దీక్షితుల ఆధ్వర్యంలో 'పతంజలి యోగా హరిద్వార్' అనుబంధంగా 'భారత్ స్వాభిమాన్ ట్రస్ట్'ను జనవరి 5న స్థాపించారు. దీని ద్వారా దేశ ప్రజలందరు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆనందంగా జీవించాలనే సదుద్దేశ్యంతో యోగాపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. యోగ చేయడం వల్ల ప్రజలు సత్ప్రవర్తనతో మెలగడంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని. ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా శారీరకంగా తయారయ్యేందుకు అవకాశాలున్నట్లు ప్రచారం నిర్వహిస్తున్నారు పతంజలి యోగా సమితి నిర్వాహకులు.

పదేళ్లుగా యోగాపై అవగాహన కార్యక్రమాలు..

గజ్వేల్‌లో గత పదేళ్లుగా భారతస్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగాసమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. దీని ద్వారా నిత్య యోగా సాధన, యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. వారం, పది రోజుల పాటు ఉచిత శిబిరాలు నిర్వహిస్తూ గ్రామగ్రామాన విస్తరింపజేసేందుకు కృషి చేస్తున్నారు. అదేవిధంగా యోగాను నేర్పించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ శిక్షకులకు ఉపాధి సైతం కల్పిస్తున్నారు.

అష్టాంగ యోగ శిక్షణ..

యోగాలో 8 రకాల సాధనా పద్ధతులుంటాయి. వాటిలో 'యమ, నియమ, ఆసన, ప్రాణాయామం, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి' అనే అష్టాంగాలు ఉన్నాయి. ఈ 8 రకాల అంశాలపై వివరణ ఇస్తూ యోగా శిక్షణ ఇస్తుంటారు. వీటి వల్ల మనిషికి ప్రశాంతతతో పాటు వ్యక్తిత వికాసం కలిగి మామూలు మనిషి మహోన్నతుడుగా తీర్చిదిద్దడమే భారత్ స్వాభిమాన్ ముఖ్య ఉద్దేశ్యం. యోగాను 12 సంవత్సరాల వయస్సు ఉన్న వారు మొదలుకొని వృద్ధుల వరకు చేయొచ్చు. చిన్న వయస్సులోనే యోగా చేయడం ప్రారంభించడం వల్ల సులభంగా కఠినమైన ఆసనాలను సైతం వేసేందుకు అవకాశముంటుందని శిక్షకులు అంటున్నారు. ముఖ్యంగా ఉదయం సమయంలో సూర్యోదయం రాకముందే యోగా చేయడం వల్ల చాలా లాభాలు ఉంటాయని శిక్షకులు తెలిపారు. అంతేగాకుండా యోగా చేసే వారికి 'రాజస, థామస, సాత్వికాహార'మనే మూడు పద్ధతులపై శిక్షణ ఇస్తారు.

సర్వరోగ నివారిణి 'ప్రాణాయామ'..

యోగ ఆసనాలన్నింటిలో ప్రాణాయామం సర్వరోగ నివారిణిలా పని చేస్తుంది. ఆసనాలు శరీరానికి ధృడత్వాన్ని ఇస్తుండగా... ప్రాణాయామం మనిషి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం సర్వరోగ నివారిణిలా పనిచేస్తుంది.

ఊరూరా యోగా శిక్షణ..



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాలు, జిల్లా కేంద్రాలలో కూడా భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. దీని ద్వారా ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఆనందంగా జీవించేలా కృషి చేస్తున్నాం. ఊరూరా యోగాను శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నాం.

–రంగాచారి, భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు

యోగాతో మనోవికాసం..



ప్రతినిత్యం యోగా చేయడం వల్ల మనిషిలో మనోవికాసం పెరుగుతుంది. ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి యోగా ఎంతగానో దోహదపడుతుంది. భారత స్వాభిమాన్ ట్రస్టు, పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా యోగ శిక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి.

–డా.నరేశ్‌బాబు, భారత స్వాభిమాన్ ట్రస్టు గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు

న్యూస్ బాక్స్

గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయం



గజ్వేల్‌రూరల్: కోరిన వెంటనే కొంగుబంగారమై కోర్కెలు తీర్చే వెంకటేశ్వరస్వామి దేవాలయం శరణాగతి దీక్ష స్వీకరించిన స్వాముల గోవింద నామస్మరణలతో మార్మోగింది. పట్టణంలో కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వరాలయంలో శనివారం తెల్లవారు జామున శరణాగతి దీక్ష స్వీకరించిన స్వాములతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంగప్రదక్షణలు చేశారు. నియమ నిష్టలతో ఉపవాస దీక్షలుంటున్న భక్తులు తమను చల్లంగా చూడాలని శ్రీనివాసుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో శరణాగతి దీక్ష స్వీకరించిన స్వాములు బుక్క వెంకటేశం, మాందాల తిరుపతి, కైలాస లక్ష్మణ్, రమేశ్, గుంటుకు యాదగిరి, భాస్కర్, నరహరి, పెంటయ్య, శ్రీనివాస్, సంతోశ్, ధనలక్ష్మి, బాలమణి, లక్ష్మి, అనురాధ, సరస్వతి గోవిందనామ స్మరణలతో అంగప్రదక్షణలు నిర్వహించారు.

సీసీరోడ్లతో సంపూర్ణ పారిశుద్ధ్యం



కొండపాక (గజ్వేల్): గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యానికి ప్రభుత్వం సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలు చేపట్టిందని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నా రు. మండల పరిధిలోని కొండపాకలోని బీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులను శనివారం పీఏసీఎస్ డైరెక్టరు అనంతుల నరేందర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. పనుల్లో ఎలాంటి పారదర్శకత లోపించకూడదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల భూలక్ష్మి, ఉప సర్పంచ్ ఆరె భాస్కర్, మాజీ సర్పంచ్ బైరి రామకృష్ణారెడ్డి, నాయకులు ఆరుట్ల కనుకయ్య, యాదగిరి, సురేందర్‌రావు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం మానుకోవాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొండపాక (గజ్వేల్): అధిష్టానం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకున్నా మండల కాంగ్రెస్ అధ్యక్షులమంటూ చలామణి అవుతూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని పార్టీ మండల నాయకుడు ఆరెపల్లి మహదేవ్, పంజ చిరంజీవి, నర్ర సాయిచందర్ అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు దుద్దెడలో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేస్తున్న పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా అధిష్టానం మండల పార్టీ అధ్యక్షుడి నియమకం చేస్తుందన్నారు. కానీ ఏకపక్ష్యంగా పార్టీలో పనిచేస్తున్న కొందరు నాయకులు మండల అధ్యక్షుడి నియామకం అయ్యిందంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం సరైందికాదన్నారు. ఈ విషయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షురాలు సునీతా లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చౌకబారు ప్రచారాలు మానుకుంటూ పార్టీ క్యాడర్ పేరిగే విధంగా పనిచేద్దామని కోరారు.కార్యక్రమంలో నాయకులు రంజిత్, నూరొద్దీన్, సల్మాన్, భానూగౌడ్, మల్లికార్జున్, శ్రీనివాస్, కార్తీక్, మమస్త్రష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పిచ్చి మొక్కలను తొలగించాలి



ములుగు(గజ్వేల్): మండలంలోని నర్సంపల్లికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలి. పిచ్చి మొక్కలు కాలినడకన వెళ్లే ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయి. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహన దారుల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నాయి. ఈ రోడ్డు ద్వారా నర్సంపల్లి గ్రామస్తులే కాకుండా వివిధ గ్రామాలకు చెం దిన ప్రజలు ప్రతినిత్యం ఉదయం మొద లు సాయంత్రం ములుగు రాజీవ్‌రహదారికి ప్రయాణాలు సాగిస్తుంటారు.

–నర్సింలు, (నర్సంపల్లి)

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

మన గజ్వేల్
12

సాక్షి
సిద్దిపేట
ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



గజ్వేల్:MCA (సంతోష్) - 11.00,2.00,6.009.00
గజ్వేల్:హలో (యాదగిరి)-11.00,2.00,6.009.00
దుబ్బాక:హలో (శ్రీనివాస)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

జిల్లా సభలకు తరలిన నేతలు

గజ్వేల్‌రూరల్: ఈనెల 6, 7 తేదీలలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 2వ మహాసభలకు శనివారం గజ్వేల్ ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్ మాట్లాడుతూ విద్యారంగ సంక్షేమానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు చేస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు రాజు, రవి, క్రాంతి, యాదగిరి, మహేందర్ ఉన్నారు.

గొల్లపల్లిలో వైద్యశిబిరం



జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని గొల్లపల్లిలో శనివారం అయుర్వేద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి సాయంత్రం ముగించారు. శిబిరానికి 200 మంది రోగులు రాగా వైద్యులు ఉచితంగా వైద పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇటిక్యాల అయుర్వేద వైద్యులు దీపాంజలి మాట్లాడుతూ అయూష్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్ గౌడ్, వైద్యులు అరుణ, అన్నపూర్ణ, అజీం, అహ్మద్, రమేశ్, సంతోషిని, రాణి ఉన్నారు.

అభ్యర్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

గజ్వేల్‌రూరల్: అసిస్టెంట్ యోగ టీచర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు ఆదివారం సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నట్లు భారత్ స్వాభిమాన్ ట్రస్టు గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు నరేశ్‌బాబు తెలిపారు. శనివారం గజ్వేల్‌లో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని సంగాపూర్ మార్గంలోల ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఉదయం 9గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమానికి భారత్ స్వాభిమాన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రావు, మహిళా పతంజలి యోగా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు మంజుశ్రీ నాయర్, పతంజలి యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శివుడులు అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు.

వందపడకల ఆస్పత్రి పరిశీలన

గజ్వేల్‌రూరల్: పట్టణంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆస్పత్రిని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పరిసరాలను పరిశీలిస్తూ... నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచనలు చేశారు. ఆయన వెంట గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, అధికారులు, నాయకులు ఉన్నారు.



దళితులకు న్యాయం జరిగేలా చూడాలి

నేరెళ్ల పాదయాత్ర బృందానికి బాధితుల వినతి

కొండపాక (గజ్వేల్): మండల కేంద్రమైన కొండపాకలో దళితులపై దాడులు చేయించిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదయ్యేలా చూడాలని సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు పాదయాత్ర వెళ్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటర్‌రెడ్డి, జేఏసీ చైర్మన్ కోదండరాంలకు బాధితులు బర్రె శ్రీనివాస్, ఆరుట్ల సంపత్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో దళితులను కులం పేరుతో దూషిస్తూ దాడులు చేయించిన విషయంలో ఏసీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. ఈ క్రమంలో ఏసీపీ బాబూరావు విచారణ చేసి వెళ్లారన్నారు. ఈకేసులో ఏ 1 ముద్దాయిగా ఉన్న డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని తప్పిస్తూ అనుచరులపై కేసులు పెడుతున్నారన్నారు.



వినతి పత్రాన్నిఅందజేస్తున్న దళిత నాయకులు

దళితులపై దాడులు చేయించిన, చేసిన వారిపై కేసులు నమోదయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగేలా చూడాలంటూ వారు పాదయాత్ర బృందాన్ని విన్నవించారు.

ప్రజా సంక్షేమానికి డిప్యూటీ స్పీకర్ కృషి

కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ రాంచంద్రం, టీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు సంతోష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె జన్మదినం సందర్భంగా టీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు అలేటి సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన జగదేవ్‌పూర్ మదన దుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జిల్లా అభివృద్ధికి ఎన్నో సేవలు చేస్తుందన్నారు. శనివారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. గత నాలుగేళ్ల నుంచి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో జన్మదిన సంబురాలు నిర్వహించామని, ప్రస్తుతం ఆదే పాఠశాలలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని,



కేక్ కట్ చేస్తున్న నాయకులు

రాజకీయంలో ఉన్నత పదవులు అందిపుచ్చుకోవాలన్నారు. కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని తెలంగాణ ఉద్యమంపై పాడిన పాట అందరిని ఆలోచింపజేసింది. విద్యార్థినులు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండా రంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, రాధారవీందర్ రెడ్డి, సంతోషకృష్ణ, ఎంపీటీసీ బాలేషంగౌడ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కనకయ్య, రాంచంద్రం, ఆంజనేయులు, రాజు, ఉపాధ్యాయులు శారద, స్వప్న, జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.

ఎర్రవల్లి అభివృద్ధి అందరికీ ఆదర్శం

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఎర్రవల్లి గ్రామాభివృద్ధి అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా ప్రణాళికలు తయారు చేస్తామని సర్పంచ్ భాగ్యబాల్‌రాజు అన్నారు. శనివారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై గ్రామస్తులకు సర్పంచ్ భాగ్య, కార్యదర్శి స్వప్న వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అన్ని రకాల అభివృద్ధి పనులు జరిగాయని, మరింత అభివృద్ధి కోసం ప్రణాళికలు తయారు చేశామన్నారు.



కార్యక్రమంలో వీడీసీ సభ్యులు భిక్షపతి, కృష్ణ, సత్తయ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, దాసు, నవీన్ పాల్గొన్నారు.

వర్గల్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం



వర్గల్(గజ్వేల్): మండల కేంద్రంలో శనివారం గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభమైంది. ఒకటి, మూడు విభాగాలకు చెందిన 100 మంది విద్యార్థులు ఈ శిబిరంలో భాగంగా ఇక్కడ వారం రోజులపాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతారు. స్థానిక బీసీ హాస్టల్ ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సమక్షంలో వర్గల్ సర్పంచి టేకులపల్లి శ్రీనివాస్‌రెడ్డి శనివారం పతాకావిష్కరణ చేసి శిబిరాన్ని ప్రారంభించారు.

డ్రాయింగ్‌తో అందమైన అక్షరాలు



కొండపాక (గజ్వేల్): మండల కేంద్రమైన కొండపాకలోని వేదా ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఒకటవ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు వివిధ రకాల డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జోసఫ్ కిరణ్ మాట్లాడుతూ డ్రాయింగ్ వేయడం ద్వారా అక్షరాలు గుండ్రంగా రాసేందుకు దోహదపడుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధనలతో పాటు క్రీడలు, డ్రాయింగ్‌లపై ప్రత్యేక శిక్షణ నేర్పించడం జరుగుతుందన్నారు. విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మాధవీలతా , పీఈటీలు రమేష్, కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



రవీందర్‌రెడ్డి
అంశం : రేషన్ సరుకుల పంపిణీ
తహసీల్దార్, వర్గల్

వర్గల(గజ్వేల్):

సాక్షి: వర్గల్ మండలంలో ఎన్ని రేషన్ దుకాణాలు ఉన్నాయి?

అధికారి: మండలంలో 27 రేషన్ దుకాణాలు ఉన్నాయి.

సాక్షి: రేషన్ కార్డులు ఉన్నాయి?

అధికారి: అంత్యోదయకు సంబంధించి 671, ఆహార భద్రతకు సంబంధించి 9701 రేషన్ కార్డులు ఉన్నాయి.

సాక్షి: సరుకులు ఎప్పటి వరకు అందుబాటులో ఉంటాయి?

అధికారి: ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ ఉంటుంది.

సాక్షి: సమయ పాలన ఉందా?


అధికారి: రేషన్ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు తెరిచి ఉంటాయి.

సాక్షి: ధరల అమలులో ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తున్నారు?

అధికారి: వినియోగదారులకు కనపడేలా రేషన్ దుకాణాల వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయించాం. డీలర్లు అధిక ధరలకు సరుకులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి.

సాక్షి: సరుకుల పంపిణీలో ఈ పాస్ అమలవుతుందా?

అధికారి: ఈ పాస్ విధానం అక్రమాలకు అడ్డుకట్ట వేసే నూతన విధానం. వేలిముద్ర వేస్తే తప్ప ఆ కార్డు హోల్డర్‌కు సరుకులు ఇచ్చే అవకాశం ఉండదు. అందువల్ల సరుకులు పక్కదారి పట్టే అవకాశం ఉండదు. సరుకులు సకాలంలో పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతినెల 20వ తేదీలోపు డీలర్లు డీడీలు కట్టేలా నిర్దేశించాం.



పంటలకు పందుల బెడద

- మండలంలో అడవి పందుల వీరంగం
- చేతికి వచ్చిన చేళ్లపై దాడులు
- నామరూపాల్లేకుండా నశనం అవుతున్న పంటలు
- తలలు పట్టుకుంటున్న రైతులు
- అటవీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వినతి



నాగసముద్రాలలో పందుల దాడిలో ధ్వంసమైన మొక్కజొన్న పంట



తంగళ్లపల్లిలో వరి నారులో అడవి పందుల అడుగుల గుర్తులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తీగల కుంటపల్లి, నాగసముద్రాల, తంగళ్లపల్లి, వరికోలు, బస్వాపూర్ తదితర గ్రామాల్లో అడవి పందులు రైతులకు నిద్రపట్టనివ్వట్లేదు. చేతికొచ్చిన వేరుశనగ, మొక్కజొన్న, వరి తదితర పంటలను నాశనం చేస్తుండడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. పంటలు వేసిన నాటి నుంచి వర్షాభావ పరిస్థితులతో సాగు నీరు సరిగా అందక అవస్థలు పడ్డ రైతులకు ఇప్పుడు అడివి పందుల బాధ పట్టుకుంది. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి పండించిన పంట పందుల పాలు అవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట సంచరిస్తున్న పంటలు పంట చేళ్లను ఆగం చేస్తున్నాయి.

పెన్సింగ్‌లను ధ్వసం చేస్తున్న పందులు..

కొందరు రైతులు పంటకు పందుల నుంచి రక్షణగా ముళ్ల కంచెలు, ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేసుకున్నారు. కానీ అడవి పందులు వాటిని ధ్వంసం చేసి పంట చేలల్లోకి జొరబడుతున్నాయి. అడవి పందుల బెడద నుంచి పంటను కాపాడడానికి చేలల్లో వివిధ దిష్టి బొమ్మలను ఏర్పాటు చేసినా ప్రయోజనం ఉండడం లేదని రైతులు చెబుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి తమ పంటలను అడవి పందుల బారి నుంచి కాపాడడానికి చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పరిహారం అందిస్తాం..

అడవి జంతువుల వల్ల రైతులు పంట నష్టపోతే వ్యవసాయ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు రైతులకు పరిహారం అందిస్తాం. పంట ఏ జంతువు వల్ల ఎంత మేర నష్టం జరిగిందో అంచానా వేసి రైతులకు పరిహారం అందిస్తాం.

–శ్రీనివాస్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, శనిగరం

చాలా ఇబ్బందులు పడుతున్నాం..

అడవి పందులు పంటను నాశనం చేస్తున్నాయి. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే, చేతికందే దశలో పంటను పందులు నాశనం చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి పందుల బెడద నుంచి మమ్ముల్ని కాపాడాలె.

– పెరుగు సంపత్‌రెడ్డి,తీగలకుంటపల్లి

పంటను నాశనం చేస్తున్నాయి..

చేతికి వచ్చిన పంటలను అడవి పందులు నామ రూపాల్లేకుండా చేస్తున్నాయి. ఏం చేయాలో అర్థం అయిత లేదు. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ఫారెస్టు అధికారులు స్పందించి మా పంటలు కాపాడడానికి చర్యలు తీసుకోవాలె.

–రాజయ్య,రైతు శ్రీరాములపల్లి

ఎప్పుడు కూలునో..?



అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని వంకాయ తండా సమీపంలో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలు కూలడానికి సిద్ధంగా మారినా పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రమాదం జరగక మందే అధికారులు స్పందించి దిమ్మెలకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440945276

న్యూస్ బాక్స్

బస్సు సౌకర్యం కల్పించడంపై హర్షం

హుస్నాబాద్: బస్సు సౌకర్యం నోచుకోని మడద, నాగారం, మహ్మదాపూర్, రాములపల్లి, బొమ్మనపల్లి, రేకొండ ద్వారా కరీంనగర్‌కు ఆర్టీసీ అధికారులు బస్సులు ప్రారంభించడంపై టీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ భూక్య మంగ, నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఏఎంసీ చైర్మన్ లింగాల సాయన్న, మాజీ జడ్పీటీసీ సభ్యుడు బీలునాయక్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, ఎడబోయిన తిరుపతిరెడ్డి ఉన్నారు.

ఎస్ఎన్‌టీ రిజర్వేషన్ పునరుద్ధరించాలి

కోహెడ(హుస్నాబాద్): సెమీ నొమాడిక్ ట్రైబ్ రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని.. జీకెఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జరిగిన గొల్లకుర్మ మండల సమావేశానికి ఆయన హజరై మాట్లాడారు. గొల్లకుర్మల రిజర్వేషన్ సాధనకు ఫిబ్రవరి 2018న హైదరాబాద్ సరుర్‌నగర్ స్టేడియంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గొల్లకుర్మలు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిద్ది రమేశ్, బండ వెంకటస్వామి, లక్ష్మణ్, బండ జగన్, రాగుల రాజమౌళి పాల్గొన్నారు.

నేరెళ్ల బాధితులకు అండగా ఉంటాం

మద్దూరు(హుస్నాబాద్): నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరుకు అండగా ఉంటామని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వలబోజు నర్సింహాచారి అన్నారు. శనివారం వామపక్షాలు, టీ జేఏసీ తలపెట్టిన పాదయాత్రకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నర్సింహాచారి మాట్లాడుతూ..నేరెళ్లలో ఇసుక మాఫీయా ఆగడాలను అడ్డుకున్న దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

పట్టణానికి దూరంగా వద్దు

- అందుబాటులో నగర పంచాయతీ కార్యాలయం నిర్మించాలి
- కౌన్సిలర్ గూళ్ల అరుణ్‌జ్యోతి
- పాలకవర్గ సభ్యులకు బొట్టుపెట్టి వినూత్న వినతి



నగర పంచాయతీ చైర్మన్ చంద్రయ్యకు బొట్లు పెడుతున్న అరుణ్‌జ్యోతిరాజు

హుస్నాబాద్: పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో నగర పంచాయతీ కార్యాలయం నిర్మించొద్దని కౌన్సిలర్ గూళ్ల అరుణ్ జ్యోతి రాజు అన్నారు. ఇటీవల దూరంగా ఉన్న స్థలాన్ని పరిశీలించడంపై నిరసన తెలిపారు. ప్రస్తుత నగర పంచాయతీ భవనంపై నూతన కార్యాలయం నిర్మించాలని కోరారు. ఇదుకు తనతో కలిసి పోరాటానికి రావాలని శనివారం కాలనీ వాసులతో కలిసి మిగతా 19 మంది వార్డు కౌన్సిలర్ల ఇంటికి వెళ్లి పూలు ఇచ్చి బొట్టు బెట్టి ఆహ్వానిచారు. ఈ సందర్భంగా అరుణ్ జ్యోతి మాట్లాడుతూ..గతంలో నగర పంచాయతీ భవనాన్ని మరో చోటకు మార్చవద్దని ఆఫీస్ రోడ్డులో నివాసం ఉండే ప్రజలు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఇప్పుడు ఉన్న చోటనే నూతన భవనాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండంతస్తుల భవనం కోసం ఇప్పటికే డిజైన్ సైతం తయారు చేసిన తర్వాత ఇప్పుడు సబ్‌స్టేషన్ పరిధిలో నూతన భవన నిర్మాణం కోసం స్థలం పరిశీలన చేయడం ఏంటని ప్రశ్నించారు. నగరచ పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండేలా నూతన భవన నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రస్తుత భవనంపై నూతన భవనం నిర్మించాలన్నారు. అనంతరం నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్యకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, కౌన్సిలర్లు గాదెపాక రవీందర్, దండి లక్ష్మి, పచ్చిమట్ల ప్రతిభ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయాలి

కోహెడరూరల్(హుస్నాబాద్): నేడు సిద్దిపేట జిల్లా రామయంపేటలో జరుగనున్న జిల్లా ఏబీవీపీ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని బాగ్ కన్వీనర్ సత్యానారయణ రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశాలకు నిరుద్యోగ యువత అధిక సంఖ్యలలో తరలిరావాలని కోరారు.

లోకల్ వాయిస్

హరితహారం మొక్కలను సంరక్షించాలి



కోహెడరూరల్(హుస్నాబాద్): హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను ఎవరూ పట్టించుకుంటలేరు. దీంతో లక్షలు వెచ్చించి నాటిన మొక్కలు చనిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి హరితహారం మొక్కల సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు మొక్కల వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించాలి.

–రసూరి అనిల్, రాంచంద్రాపూర్



వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
హలో!
(ముల్కనూర్)
అన్నపూర్ణ టాకీస్:
ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి)



మా ఆటకు..
చోటిదే..

హుస్నాబాద్: హుస్నాబాద్ బస్టాండ్‌లో శనివారం సాయంత్రం విద్యార్థులు ఇలా షటిల్ ఆడి ఉపశమనం చెందుతూ 'సాక్షి'కి కనిపించారు. వివిధ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చి పోయే విద్యార్థులు బస్సు వచ్చే వరకు ఇలా ఆటలు ఆడుతూ కాలక్షేపం చేస్తారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

హుస్నాబాద్: స్వచ్ఛ సర్వేక్షణ్‌పై శనివారం స్థానిక మోడల్ స్కూల్, సెయింట్ జోసఫ్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ కుమారస్వామి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ పథకానికి హుస్నాబాద్ ఎంపికైందన్నారు. పాఠశాల, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. చెత్త, చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నగర పంచాయతీ ఇచ్చిన బుట్టలో వేయాలన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరు బుట్టల్లో వేయాలని సూచించారు. ప్రతి రోజూ నగర పంచాయతీ సిబ్బంది రిక్షా, ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరిస్తుందన్నారు. చెత్త రహిత పట్టణంగా హుస్నాబాద్‌ను మార్చేందుకు విద్యార్థులు బాధ్యత తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యంతో పాటు ఇతర అంశాలపై కేంద్ర ప్రభుత్వం పాయింట్లను విధించిందన్నారు. పాయింట్ల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధికి నిధులు విడుదల చేస్తుందని కమిషనర్ తెలిపారు. చెత్త సేకరణ ఉద్యమంలో విద్యార్థులు భాగస్వాములై స్వచ్ఛ హుస్నాబాద్ సాధనకు కృషి చేయాలని కోరారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇన్నారెడ్డి, శ్రీదేవి, నగర పంచాయతీ సీనియర్ అసిస్టెంట్ సాగర్, మెప్మా సీఆర్‌పీ పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన విద్యార్థులు



మాట్లాడుతున్న కమిషనర్ కుమారస్వామి

ఓటుతో స్కూల్ లీడర్ ఎన్నిక

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని అంతక్కపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ లీడర్‌ను ఎన్నుకోవడానికి శనివారం ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులు వారి వెంట ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, క్లాస్ టీచర్ నుంచి తీసుకున్న ధ్రువీకరణ ప్రతాలతో వెళ్లి ఓట్లు వేశారు. ఎన్నికల్లో విద్యార్థులు చాతవేని అజయ్‌కుమార్, శనిగరం చందు, కాశబోయిన విష్ణు వర్ధన్, ఉమ్మగోని వరుణ్, కామద్రి దీపిక, ఇల్లందుల జోత్స్న, రామంచ అశ్రిత్‌రెడ్డి, గబ్బెట రిత్విక్ పోటీలో నిలిచారు. వీరికి కడవ, కత్తెర, కొడవలి, ఫ్యాన్, పలక, గాలిపటం, బస్సు, సుత్తె గుర్తులను కేటాయించారు. ఆద్యంతం ఉత్కంటగా సాగిన ఈ ఎన్నికలో చాతవేని అజయ్‌కుమార్ 77 ఓట్ల మేజారిటీతో శనిగరం చందుపై గెలుపొందాడు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేల్పుల రత్నం, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ రామంచ మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, గుగులోతు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ స్లిప్ చూపుతున్న విద్యార్థులు



ఓటు వేస్తున్న విద్యార్థి

జాలపల్లిని సందర్శించిన టీమాస్ బృందం

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని జాలపల్లి గ్రామాన్ని శనివారం టీమాస్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా టీమాస్ మండల కన్వీనర్ సుంచు విజేందర్ మాట్లాడుతూ..గ్రామంలోని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. దళితులు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నా దళితులకి పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో కుమార్, కనుకయ్య, బాలయ్య, స్వామి, నర్సింహులు, లచ్చయ్య పాల్గొన్నారు.

సిద్దిపేట తరలిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

కోహెడ(హుస్నాబాద్): జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలకు మండలం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మండలాధ్యక్షుడు కొంకటి పర్శరాములు మాట్లాడుతూ..విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు ప్రారంభం

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు సాహితీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని రేబర్తిలో శనివారం శీతకాల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామంలో శిబిరం నిర్వహించడంపై సర్పంచ్ అందె భూపతి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం వంగ భాస్కర్ రెడ్డి, సుమన్, బాలనర్సింహ్మారెడ్డి, కార్యదర్శి శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని చెంచెల్‌చెర్వుపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీంరెడ్డి మల్లారెడ్డి, రాజిరెడ్డి, కోటీశ్వర్, ప్రిన్సిపాల్ చంద్రమౌళి, రాజమౌళి పాల్గొన్నారు.

Zone Guide

రేపు ఉపాధి హామీ సోషల్ ఆడిట్

మద్దూరు(హుస్నాబాద్): ఉపాధి హామీ 11వ సామాజిక తనిఖీలో బాగంగా మండలంలోని లద్నూర్, మర్మాముల, రేబర్తి, బెక్కల్, గాగిళ్ళాపూర్, దూల్మిట్ట, కమలాయపల్లి, కూటిగల్, వంగపల్లిలో సోమవారం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ..సభలకు ఉపాధి కూలీలు హాజరుకావాలని సూచించారు.

హైదరాబాద్ తరలిన పారిశుద్ధ్య కార్మికులు

హుస్నాబాద్: సమస్యల పరిష్కారం కోసం శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభకు హుస్నాబాద్ నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తరలివెళ్లారు. పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్షుడు గడిపె సారయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చాలీ చాలనీ వేతనాలతో కార్మికులు అనేక దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహించిన సమయంలో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ నెరవేర్చ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని మద్దూరు, లద్నూర్ ఆరోగ్య కేంద్రల పరిధిలో అసంక్రమిత వ్యాధులను గుర్తించుటకు శనివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లద్నూర్ ఆరోగ్య కేంద్రం సిబ్బంది టీ.దాస్ మాట్లాడుతూ..ఈ నెల 31 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మధుమేహ వ్యాధులు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులను గుర్తించి 4 దశలలో వైద్యం అందిచనున్నట్లు చెప్పారు. వాధులు గుర్తించిన వారికి చికిత్స, రవాణా సౌకర్యాలు, అన్ని వసతులతో ప్రభుత్వమే వైద్యం చేయిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సత్యనారయణ, వసంత రాణి, ప్రభాకర్, రాజయ్య, అన్నంబిక, జ్యోతి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



శిరీశ
అంశం : పశువుల పాక నిర్మాణాలు
ఏపీఓ



కోహెడ రూరల్(హుస్నాబాద్):

ప్రశ్న: మండలంలో పశువుల పాక నిర్మాణాలు జరుగుతున్నాయా?

జవాబు: పశువుల పాక నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇందులో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు రకల పశువులకు పాకల నిర్మాణం కోసం ఈ పథకం వర్తిస్తుంది.

ప్రశ్న: పశువుల పాక కోసం ఇప్పటి వరకు మండలంలో ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

జవాబు: ఇప్పటి వరకు 281దరఖాస్తులు వచ్చాయి. ఎవరైన కొత్తగా నిర్మించుకోవలంటే ఆధార్‌కార్డు, ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ నంబరు తదితర వివరాలతో ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలి. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ప్రశ్న: పశువుల పాక నిర్మాణానికి ప్రభుత్వం ఉపాధిహామీ నుంచి ఎంత మంజూరు చేస్తుంది?

జవాబు: పశువుల పాక నిర్మాణానికి ప్రభుత్వం రూ. 50 వేల అందిస్తుంది. దశల వారికి లబ్ధిదారులకు ప్రభుత్వం డబ్బులు

ప్రశ్న: మండలంలో అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డ్‌ల నిర్మాణాలు ప్రారంభించారా?

జవాబు: కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డ్‌ల నిర్మాణాలు ప్రారంభించాం. కొన్ని గ్రామాల్లో స్థలం లేక ప్రారంభించలేదు. దొరకగానే ప్రారంభిస్తాం.